ANDHRA JYOTI, Vijayawada. Regd. No. 375 ఉదయం 201765 ★★ Telephone: 1347

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

120765

సంపుటి 5 :: సంచిక 279 | విజయవాడ, ఏప్రిల్ 13, 1965 మంగళవారం | 6 పేజీలు :: 8 పైసలు

చందారేట్లు

	పత్రికల్ ద్వారా రు. న. పై.	పోస్టు ద్వారా రు. న. పై.
ఒక మాసానికి	2-65	2-75
మూడు మాసాలకు	7-75	8-00
ఆరు మాసాలకు	15-50	16-00
సంవత్సరానికి	31-00	32-00

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ప్రాసెస్ బ్లాకులు
ఆఫ్‌టోన్, లైన్ బ్లాకులు
సకాలంలో చేసియివ్వగలము
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

"పాకిస్తాన్ కవ్వింపు చర్యలదృష్ట్యా అప్రమత్తంగా వున్నాము"

సరిహద్దు పరిస్థితిపై లోకసభలో కేంద్ర హోంమంత్రి శ్రీ నందా ప్రకటన

"దురాక్రమణ చర్యలను త్రిప్పికొట్టడానికి అవసరమైతే సాయుధబలాల వినియోగం"

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12—

సరిహద్దులపై పాకిస్తాన్ "కవ్వింపు చర్యలు" హెచ్చుడం దృష్ట్యా ఉత్పన్నమైన పరిస్థితిని ప్రభుత్వం పూర్తి అప్రమత్తతతో పరిశీలిస్తున్నదని కేంద్ర హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు లోకసభలో ప్రకటించారు.

భారతదేశ సమగ్రతనరిరక్షణకు ప్రభుత్వం పోలీసులను, అవసరమైన పక్షంలో సైన్యం వినియోగించి శాంతిభద్రతలు కృషిచేయగలదని ఆయన సభకు హామీఇచ్చారు.

అస్సాం-తూర్పు పాకిస్తాన్ సరిహద్దుపై పాక్ సైన్యాలను సమీకరిస్తున్నట్టు వెలువడిన పత్రికల వార్తల విషయం ప్రతిపక్ష సభ్యులు నేడు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన పరిస్థితిని ఎదుర్కొనడానికి ఏమి చర్యలు గైకొంటున్నారని ప్రశ్నించగా శ్రీ నందా జవాబు చెబుతూ పై విధంగా అన్నారు.

అమెరికా ఆయుధాలను పాకిస్తాన్ అధికంగా వినియోగిస్తున్నదా, అని శ్రీ వానుదేవ నాయర్ ప్రశ్నించగా శ్రీ వై. బి. చవాన్ జవాబు చెబుతూ, కూచ్-బీహార్ రంగంలో అమెరికా ఆయుధాలను వినియోగించినట్టు ప్రభుత్వంవద్ద ఆధారాలు లేవని అన్నారు.

అయితే కాశ్మీర్‌లో యుద్ధవిరమణ శ్రేణిపై పాకిస్తాన్ అమెరికా పరికరాలను వినియోగిస్తున్నట్టు ప్రభుత్వంవద్ద ఆధారాలు గలవని, అదే విధంగా కచ్ ప్రాంతంలో కూడా వినియోగించినట్టు ఆధారాలు వున్నవని. ఈ విషయం అమెరికా ప్రభుత్వంతో చర్చించడం జరుగుతుందని ఆయన అన్నారు.

గోల్వార్-డు బి రంగంపై పాకిస్తాన్ సైన్యాన్ని సమీకరిస్తున్నట్టు, కందకాలను త్రవ్వుతున్నట్టు నేడు పత్రికలో వెలువడిన వార్తలు "చాలా విచారకరంగా" వున్నవని, "వైనా ప్రధాని, విదేశాంగ మంత్రి పాకిస్తాన్ సందర్శించిన తర్వాత పాకిస్తాన్ దుశ్చర్యలు పెచ్చుపెరిగినవా?" అని శ్రీ పి. కె. దేవ్ ప్రశ్నించారు.

హోమ్ స్టేట్ మంత్రి శ్రీ బైజ్‌నాథ్ లాల్ హాతీ జవాబుచెబుతూ, సభ్యులు ప్రస్తావించిన సంఘటన తర్వాత సరిహద్దు సంఘటనలు హెచ్చినా, హెచ్చుతోయినా "ఇటీవల పాకిస్తాన్ ఒడిగట్టిన దురాక్రమణ చర్యలను మనం చూస్తున్నాము" అని అన్నారు.

కాల్పుల విరమణ ఒప్పందంపై జరిగిన ఒక ఒడంబడికపై నీరా అరీఖరక ముందే పాకిస్తాన్ సరిహద్దుపై మరొక ప్రాంతంలో కాల్పులను ప్రారంభించినదని, "సాయుధ పైమన సరిహద్దులపై చీకాకు కలుగచేస్తున్న పాకిస్తాన్ సైనికుల హృదయకుహరాలపై సాధ్యమైనన్ని తూటాలను పుంజాలని" ప్రభుత్వం నిర్ణయించినదా అని శ్రీ హేమ్ బారువా ప్రశ్నించారు.

శ్రీ నందా జవాబు చెబుతూ, పాకిస్తాన్ దురాక్రమణను త్రిప్పికొట్టడానికి అవసరమైన బలాన్ని వినియోగించడానికి ఇండియా సిద్ధపడి వుండాలని అన్నారు.

గోవిందపూర్ గ్రామం నుంచి తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళాలు మొన్న 10-11వ తేదీ రాత్రి ఉపసంహరించడం జరిగిందని భారతీయ పౌరులు తిరిగి తమ గృహాలకు వెళ్ళారని, ఈ రంగం కమాండర్ పాకిస్తాన్ కమాండర్‌తో నేటి ఉదయం సమావేశం కావలసి వున్నదని, సమావేశం వివేచిక కోసం ఎదురుచూస్తున్నామని హోమ్‌శాఖ స్టేట్ మంత్రి శ్రీ హాతీ విభిన్న పార్టీలకు చెందిన 30 మంది ప్రతిపాదించిన కాల్‌అటెన్షన్ తీర్మానానికి జవాబు చెబుతూ తెలిపారు.

కచ్ ప్రాంతంపై పాకిస్తాన్ దాడి

ప్రభుత్వ అనిశ్చిత విధానానికి ప్రతిబింబమని శ్రీ గోరే విమర్శ

గోరఖ్‌పూర్, ఏప్రిల్ 12— కచ్ ప్రాంతంలో ఇటీవల పాకిస్తాన్ జరిపిన దురాక్రమణవల్ల "పాకిస్తాన్‌లో పెచ్చుపెరుగుతున్న వైఖరి"కి మన ప్రభుత్వం అవలంబిస్తున్న అనిశ్చిత, చంచలత్వానికి నిదర్శనం" అని ప్రజాసోషలిస్టుపార్టీ చైర్మన్ శ్రీ ఎన్. జి. గోరే నేడు వ్యాఖ్యానించారు.

"ప్రభుత్వం అవలంబిస్తున్న అతి జాగరూకత విధానం" లేకపోయిన పక్షంలో పాకిస్తాన్ దాడిని వెంటనే త్రిప్పికొట్టడం జరిగివుండేదని ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు.

విదేశాలలో షేక్ అబ్దుల్లా కార్యకలాపాలను గురించి ప్రస్తావించి, ప్రభుత్వం షేక్ అబ్దుల్లాపట్ల అవలంబిస్తున్న అనిశ్చిత విధానం ఇండియా పరిస్థితిని "అపహాస్యం పాలు" చేస్తున్నదని ఆయన విమర్శించారు.

మంత్రాలు ముఖ్యమంత్రి శ్రీ శాస్త్రవత్సలం ఏప్రిల్ 11 వ తేదీ సాయంకాలం వైశాఖ ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేసే నిమిత్తం కంబంగ్రాండ్సుకు వెళ్ళినప్పుడు అమెరికన్ కాలేజికి చెందిన సుమారు 200 మంది విద్యార్థులు నల్లజెండాలతో హిందీ వ్యతిరేక నినాదాలు చేస్తూ ప్రదర్శన జరిపినట్టు మద్రాసు వార్త.

ఇండో-నేపాల్ తపాలా ఒప్పందాల ధ్రువీకరణ పత్రాలను మొన్న న్యూఢిల్లీలో కమ్యూనికేషన్స్ మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా (ఎడమ), నేపాల్ రాయబారి యదునాథ్ ఖానాల్ పరస్పరం అందజేసుకున్న దృశ్యం

అస్సాంలోని కొండ ప్రాంతాల భవితవ్యం

నెహ్రూ ప్రణాళిక అమలుకు పథకం రచనలో సహకారానికి నాయకుల సమ్మతి

షిల్లాంగ్, ఏప్రిల్ 12—

నెహ్రూ పథకం అమలుపరచడాని సమగ్ర విధానం రూపొందించుటకు ఒక సంఘాన్ని నియమించాలనే ప్రభుత్వ తీర్మానం దృష్ట్యా పరిస్థితిని అఖిలపక్ష గిరిజన నాయకుల సమావేశంలో మొన్న ఇక్కడ చర్చించారు.

1964 ఏప్రిల్‌లో తురాలో జరిగిన అఖిలపక్ష గిరిజన నాయకుల సమావేశం తీర్మానం దృష్ట్యా అస్సాంలోని పర్వత ప్రాంతాలకు స్వతంత్ర ప్రతిపత్తి కావాలనే ప్రతిపాదనను కూడా వీరు పరిశీలించారు.

ప్రత్యేక పర్వతరాష్ట్రం ఏర్పాటు పరిస్కారానికి ఉత్తమ మార్గమని ఈ తీర్మానంలో అన్నారు.

వ్యక్తిగత ప్రధాని నెహ్రూ యిచ్చిన హామీలను, పథకానికి సంఘం విధేయత అనుగుణంగా ఉండాలన్నారు.

ఈ సమావేశానికి దక్ష ఖాసీ-జైంతియా పర్వతాలు, గారో కొండల, మిజో కొండల ఉత్తర కచార్ కొండ జిల్లాలకు చెందిన ప్రతినిధులు హాజరయినారు.

నెహ్రూ పథకానికి అనుగుణంగా సంఘం నియామకానికి సంబంధించిన భారత ప్రభుత్వ తీర్మానం వుందని భావించారు.

సంఘానికి సమర్పించదలచిన వినతిపత్రం కాలాకు ముసాయిదా ప్రతికి తుదిరూపం ఇచ్చే పనిని 16 మంది సభ్యులతోకూడిన సంఘానికి అప్పగించడానికి సమావేశంవారు తీర్మానించారు.

షిల్లాంగ్‌లో సంఘంవారిని కలుసుకోవడానికి 26 మంది సభ్యులుగల ఒక బృందాన్ని సమావేశంవారు నియమించారు.

కచ్ మాజీ పాలకుని సంసిద్ధత

భుజ్, ఏప్రిల్ 12— కచ్ మాజీ సంస్థానాధిపతి మహారావ్ రాష్ట్రపతికి, కేంద్ర హోం మంత్రికి ఒకేవిధమైన టెలిగ్రాములు పంపుతూ, ప్రస్తుతం కచ్ సరిహద్దుపైవున్న ఉద్రిక్త పరిస్థితి దృష్ట్యా తన సేవలను భారత ప్రభుత్వానికి అందజేసుగలనని తెలిపారు.

తాను చేయగలిగిన దేదైనా వున్న పక్షంలో తెలియజేసువలసిందిగా ఆయన కోరారు.

కచ్-పాకిస్తాన్ సరిహద్దులపై ప్రస్తుతం వున్న ఉద్రిక్త పరిస్థితిపట్ల పాకిస్తాన్ ప్రభుత్వం కచ్ భూభాగంలో కొంత ప్రాంతాన్ని ఆక్రమించినందుకు ఆయన విచారం వ్యక్తపరిచారు.

నాన్-జర్నలిస్టులకు తాత్కాలిక సహాయం

వేతనసంఘం సిఫారసులకు కేంద్ర ప్రభుత్వం సమ్మతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12— తాము పనిచేయు వార్తాసంస్థల శ్రేణి పరిగణించి, అయిదు రూపాయలనుంచి 15 రూపాయల వరకు కడచిన మే నెలనుంచి తాత్కాలిక సహాయాన్ని నాన్-జర్నలిస్టు సిబ్బంది పొందగలరు.

నాన్-జర్నలిస్టుల వేతనసంఘం సిఫారసులను ప్రభుత్వం సమ్మతించినట్టు నేడు లోకసభకు కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య నోటిఫికేషన్‌ను సమర్పించారు.

ప్రభుత్వ మిచ్చిన ప్రోత్సాహాల ఫలితంగా 92 శాతం పరిశ్రమ పాఠశాలలకు చేరి విద్య నభ్యసిస్తున్నారని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ శాస్త్రవత్సలం ఏప్రిల్ 11 వ తేదీన తెలియజేసినట్టు మద్రాసు వార్త.

లోకంతీరు

"ఒక్క పదిహేను ఏళ్ళు ఓపిక పట్టవోయ్"

శాస్త్రి, కామరాజ్ భేటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 — కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ నిన్న ప్రధాని శ్రీ శాస్త్రి కలుసుకొని ఆయనతో 45 నిమిషాలసేపు సంప్రదింపులు జరిపారు.

సరిహద్దు పరిస్థితిపై శ్రీ కామరాజ్ ప్రధానితో చర్చించినట్టు తెలుస్తున్నది.

ఇండియా కు ఎఫ్-5 రకం విమానాలు

మన అవసరాలను గుర్తించి అమెరికాకు తెలిపినట్టు లోకసభలో చవాన్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12—

సూపర్‌సానిక్ (ఎఫ్-5-రకం) విమానాలు ఇండియాకు అవసరమని అమెరికాకు తెలిపామని, ఈ విషయమై అమెరికా ప్రభుత్వ వైఖరి ఏవిధంగా వుండగలదోనని వేచి చూస్తున్నామని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ లోకసభలో నేడు తెలియజేశారు.

అమెరికానుంచి ప్రభుత్వం కోరిన విమానాల వివరాలను తెలుపమని శ్రీ వై. ఎన్. యాదవ్, శ్రీ పి. సి. బారువా ప్రశ్నలకోరగా సమాధానంగా శ్రీ చవాన్ పై విధంగా చెప్పారు.

ఇటీవల తాను అమెరికా వెళ్ళినప్పుడు ఎఫ్ 104 ఇంటర్‌సెప్టర్ యుద్ధ విమానాలు కూడా ఇండియాకు అవసరమని తాను అమెరికా ప్రభుత్వానికి తెలియజేశానని, ఈ విషయమై అమెరికా వైమానిక దళాధికారులతో చర్చలు జరిగాయని వారు నిరాకరణను కాని అంగీకారాన్ని కాని తెలుపలేదని అయన వివరించారు.

ప్రస్తుత పరిస్థితిలోఇటీ ఈ విమానాలు మనకు రావనే అనుకోవలసి వస్తున్నదని అయన పేర్కొన్నారు.

ఇంటర్ సెప్టర్ విమానాల అవసరాలను తీర్చేనిమిత్తం రష్యాప్రభుత్వంతో సంప్రదింపులు జరుగుతున్నాయని అయన వెల్లడించారు.

మూడు స్క్వాడ్రన్‌ల మిగ్ విమానాలను సరఫరా చేయడానికి సోవియెట్ యూనియన్ అంగీకరించిందని, ఈ సంవత్సరాంతానికి ఈ విమానాలను రష్యా అందజేయగలదని ఆశిస్తున్నామని అయన అన్నారు.

స్వదేశీ స్టెన్ గన్

కార్బిన్ మెషిన్ స్టెన్ గన్ స్థానే దేశంలోనే ఉత్పత్తి అయిన స్టెన్ గన్‌ను వాడుకలోకి తెచ్చినట్టు శ్రీ ఎమ్. ఆర్. కృష్ణకు నేడు శ్రీ చవాన్ తెలియజేశారు.

సెమి ఆటోమేటిక్ రైఫిల్స్‌ను సైనికులకు పనుకూర్చినట్టు సైన్యానికి కొత్త ఆయుధాలను సరఫరాచేసే కార్యక్రమం ఉత్తరోత్తరా అమలు అవుతున్నట్టు అయనతెలిపారు.

11 వ చేనేత సప్తాహము
చేనేత వస్త్ర ప్రదర్శనము
11-4-65 నుండి 18-4-65 వరకు
విజయవాడ ఆంధ్ర జింఖానా క్లబ్ ఆవరణములో జరుగును.
స్పెషల్ రిబేటు ప్రతి 1 రూ. పైన 10 పైసలు
13-4-65 మంగళవారం కార్యక్రమములు
రా॥ గం॥ 7-00 కు 'అంతా ఇంతే' నాటకము
భావన కళాసమితి, విజయవాడ.
8.00 కు 'మహారథి కర్ణ' నాటకము
మహాలక్ష్మి నాట్యమండలి
(నేమూరి రామయ్య అండ్ పార్టీ)

అమలాపురం సమీపాన పడవ ప్రమాదంలో 27 మంది మృతి

వాడపల్లి తిరునాళ్లకు వెడుతున్న సందర్భంలో గౌతమినదిలో దుస్సంఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) యేలేశ్వరం, ఏప్రిల్ 12—

తూర్పు గోదావరిజిల్లా అమలాపురం సమీపంలో గౌతమినదిని దాటుతున్న రెండు పడవలు తలక్రిందులైనందువల్ల 14 మంది స్త్రీలు, ఎనిమిదిమంది పిల్లలతోసహా మొత్తం 27 మంది యాత్రికులు చనిపోయారు.

శ్రీ వెంకటేశ్వర తిరునాళ్ళలో పాల్గొనే నిమిత్తం చొప్పలేనుంచి వాడపల్లి వెళ్ళడానికి యాత్రికుల పడవలలో గౌతమి నదిని నేటి ఉదయం దాటుతున్న సమయంలో నది మధ్యభాగంలో ఈ ప్రమాదం సంభవించింది. రెండుపడవలను కలిపికట్టిన వాసం విరిగిపోయిన పరిణామంగా రెండు పడవలు తలక్రిందు లైనవి.

పడవలలో ప్రయాణం చేస్తున్న కొంతమంది పురుషులు ఈదుకుని తీరానికి చేరారు.

సహాయ కార్యక్రమాలు వెన్వెంటనే ప్రారంభించారు.

ఈపడవలకు లైసెన్సులేదని తెలుస్తున్నది. వాటికి 15 మంది ప్రయాణీకులకు మాత్రమే అనుమతి వున్నదని. వాటిలో 50 మంది వరకు వున్నారని తెలుస్తున్నది.

ఒకే కుటుంబంలో అయిదుగురు మృతి

కొత్తపేట శాసనసభ్యుడు పెందిన అయిదుగురు మరణించారు.

అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ చీఫ్ విప్ శ్రీ ఎం. వి. ఎస్ సుబ్బరాజు ప్రమాదస్థలికి వచ్చి సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. 27 మృత దేహాలు దొరికినాయి.

చనిపోయిన వారిలో ఒక కుటుంబానికి చెందిన అయిదుగురు తదవరి గ్రామానికి చెందినవారు. వారిపేర్లు ఇవి: శ్రీమతి కొవ్వూరి కాంతం (వయస్సు 20 సంవత్సరాలు) కొవ్వూరి గోపాలం (అయిదు మాసాల పాప) కొవ్వూరి వెంకన్న, కొవ్వూరి మంగయ్య శ్రీమతి కొవ్వూరి పోసుమ్మ.

శ్రీ వాసుదేవరావు

హైదరాబాద్, ఏప్రిల్ 12— హైదరాబాద్ జిల్లా కలెక్టరుగా శ్రీ కె. వాసుదేవరావు నేడు శ్రీ వి. ఎస్. రమాదేవి నుంచి భార్తీ తీసుకొన్నారు.

బస్సు ప్రమాదంలో తల్లి, బిడ్డ మృతి

ఖమ్మం సమీపంలో దుర్ఘటన

ఖమ్మం, ఏప్రిల్ 12— హైదరాబాద్-రాజమండ్రి రోడ్డుపై కొనిజర్ల గ్రామంవద్ద ఎనిమిదిమాసాల పసిపాపతోసహా నడిచి వెడుతున్న ఒక స్త్రీపైగా ఆర్. టి. సి. బస్సు పోయినందువల్ల, తల్లి, బిడ్డ - ఇరువురు వెంటనే మరణించారు.

ఈ దుర్ఘటన నిన్న జరిగింది. కోపోద్రిక్తులైన గ్రామప్రజలు బస్సు డ్రయివరును కొట్టినందువల్ల అతనిని అనుపత్రిలో చేర్చారు.

ఆ డ్రయివరును అరెస్టుచేసినట్టు ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి నేడు సమాచారం చేరింది.

వరంగల్లులో మహిళా కళాశాల

స్థాపనకు సన్నాహాలు జరుగుతున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడి

వరంగల్లు, ఏప్రిల్ 12 — వరంగల్లులో మహిళా కళాశాల, స్టేడియం నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నవని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు.

వరంగల్లులో ప్రస్తుతం వున్న వైద్య కళాశాలను ప్రభుత్వం తీసికొనగలదని కూడ అయిన చెప్పారు.

కరాచీ ప్రతిపాదన సమ్మతించడానికి నందా సంసిద్ధత

కచ్ సరిహద్దు సమస్య:

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 — కచ్-సింధు సరిహద్దులోని కంజార్‌కోట ప్రాంతంలో తలెత్తిన సరిహద్దు వివాదాన్ని పరిశీలించే నిమిత్తం మొదట ఉభయదేశాల అధికారుల స్థాయిలోను, తర్వాత మంత్రుల స్థాయిలోను చర్చలు జరగాలని పాకిస్తాన్ ప్రభుత్వం కరాచీలోని భారత హైకమిషనర్‌కు మొన్న పదవ తేదీన చేసిన ప్రతిపాదనను అంగీకరించడానికి భారతప్రభుత్వం సిద్ధంగావున్నదని హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు లోకసభలో ప్రకటించారు.

వార్సా, ఏప్రిల్ 12—వియత్నామ్‌లో అమెరికా అటవిక చర్యలు కొనసాగిస్తున్నదని సోవియెట్ ప్రధాని శ్రీ అలెక్సీ కోసిగిన్ మొన్న ఇక్కడ విశదంగా విమర్శించారు.

అబ్దుల్లాకు పాక్ అక్రమిత కాశ్మీర్ "ప్రెసిడెంట్" పిలుపు

రావల్పిండి, ఏప్రిల్ 12 — కాశ్మీర్ ప్రజల స్వయంనిర్ణయాధికారం హక్కును సాధించాలన్న తమ లక్ష్య సాధనకు తనతో చేతులు కలపవలసిందిగా షేక్ అబ్దుల్లాను పాక్ అక్రమిత కాశ్మీర్ ప్రభుత్వం "ప్రెసిడెంట్" అబ్దుల్‌హమీద్ ఖాన్ ఆహ్వానించారు.

అబ్దుల్లా ప్యాలస్‌పోర్టును హజ్‌యాత్రకు మాత్రమే పరిమితం చేసి మిగతా దేశాలలో పర్యటనకు అనుమతిని రద్దు చేస్తూ భారత ప్రభుత్వం ప్రకటించిన దృష్ట్యా తాను ఈ ఆహ్వానాన్ని పంపుకున్నట్టు అయన చెప్పారు.

నేడే
13-4-65
తాడేపల్లిగూడెం
రేంగి చిత్రమందిర్
పద్మశ్రీ - తణుకు

తేనె మనసులు
తారల పరిచయం:
ఈ చిత్రంలో నటించిన ముఖ్య నటీనటులు
తాడేపల్లిగూడెంలో మూడు ఆటలకు,
తణుకులో మ్యాట్నీ, మొదటి ఆటలకు
మీకు పరిచయం చేయబడతారు.
మీ ఆశీర్వాదాన్ని ఆకాంక్షించే....
బాబూ మూవీస్
శ్రీధిలింగ్

రేపే
14-4-65
ఏలూరు
శ్రీగోపాలకృష్ణటాకీస్

1965 ఏప్రిల్ 13 మంగళవారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
చైత్ర శుద్ధ ద్వాదశి
ద్వాదశి ఉ॥ 8.42
పుష్య : మ॥ 1.56
వర్జ్యం : రా॥ 8.51 నుంచి 10.23 వరకు
దు॥ మ॥ రా॥

1965 ఏప్రిల్ 14 బుధవారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
చైత్ర శుద్ధ త్రయోదశి
త్రయోదశి : ఉ॥ 6.57
చతుర్దశి : తె॥ 5.31
ఉత్తర : మ॥ 12.59
వర్జ్యం: రా॥ 9.10 నుంచి 10.44వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

"దండగ యాత్ర"

అంతర్జాతీయ రాజకీయాలలో ఒకప్పుడు నెహ్రూకొంచిన గౌరవస్థానాన్ని, రాజనీతి విధుడనే ఖ్యాతిని, పలుకుబడిని తాను పొందాలనే తహతహ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌ను బాగా పట్టుకున్నట్టు తోస్తుంది. పాకిస్తాన్ ప్రెసిడెంట్‌గా తిరిగి ఎన్నికైన తర్వాత ఆయన చేస్తున్న ప్రకటనలు, పర్యటనలు చూస్తే ప్రాక్పశ్చిమాల మధ్య సంధానకర్తగా, గొప్ప శాంతిప్రియుడుగా చెలామణీ కావాలని ఆయన ఆశయమైనట్టు ఊహించవచ్చు. ముఖ్యంగా ఇటీవల చైనాలో పర్యటన జయప్రదం కావడం, పెకింగ్‌నాయకులు తనకు సన్నిహితులు కావడం ఆయన ఆశయానికి కొత్త బలమిచ్చి వుంటుంది.

అందుకే ఆయన క్రెమ్లిన్ కోటలోకూడా పాగా వేయడానికి మాస్కోవెళ్ళారు. కనీసం పెకింగ్‌లో జరిగినంత ఘన గౌరవమైనా జరుగుతుందని ఆయన ఆశించారు. అయితే అది అడియాసగానే మిగిలిపోయింది. సోవియెట్ నాయకులు ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌కు సాధారణ మర్యాదలలో ఏమీ లోపం చేయకపోయినా, బ్రహ్మరథం పట్టలేదు. విమానాశ్రయంలో స్వాగతోపన్యాసాలివ్వడం, గౌరవసూచనగా ఇరవై యొక్క ఫిరంగులు ప్రేల్చడంవంటి లాంఛనాలేమీ జరపలేదు. మొత్తంపై ఆయనకు జరిగిన సత్కారం మొక్కుతీర్చుకొనడానికి జరిపినట్టే వుంది.

దీనికి కారణం ఊహించడం కష్టంకాదు. రష్యా తీవ్రంగా ద్వేషించే రెండు సైనిక కూటాలలో పాకిస్తాన్ సభ్యరాజ్యం. కమ్యూనిజంను విరోధించే పేరుతో అమెరికానుంచి అది ఈనాటికీ ఆపారంగా సైనిక సహాయం పొందుతున్నది. అంతేకాక, కేవలం ఇండియాపై కక్ష సాధించడానికి చైనాతో సంబంధాలు పెంచుకుంటున్నది ఈ పచ్చి అవకాశవాదాన్ని రష్యా గుర్తించకపోలేదు.

అయూబ్‌ఖాన్ రష్యా యాత్రకు ఒక ముఖ్యోద్దేశం వీలైతే కాశ్మీర్ వివాదంపై సోవియెట్ నాయకులు తమ వైఖరిని మార్చుకొనేట్టు చేయడం. అయితే ఈ విషయంలో ఆయన ఘోరపరాజయం పొందినట్టే చెప్పాలి. అయూబ్ పర్యటన ముగిసిన సందర్భంలో వెలువడిన సంయుక్త ప్రకటనలో కాశ్మీర్ ప్రసక్తి మచ్చుకైనా లేదు. ఈ సమస్యపై రష్యా కనీసం తటస్థ వైఖరిని అవలంబించేట్టు చేయడానికైనా ఆయన ప్రయత్నించి వుంటారనడంలో సందేహం లేదు. అయితే, కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమనే వైఖరిని రష్యా కించిత్తయినా మార్చుకొనక పోవడం ఆయనకు తీవ్రమైన ఆశాభంగం కలిగించి వుండాలి.

అంతర్జాతీయపు ఒప్పందాలను ఆయాదేశాలు మన్నించడం అవసరమనేమాట ఒకటి సంయుక్త ప్రకటనలో వుంది. అయితే, దీనికి కాశ్మీర్ సమస్య దృష్ట్యా ఏవిధంగా అర్థంచెప్పుకున్నా పాకిస్తాన్‌కు సంతృప్తి కలిగే అవకాశంలేదు. కాశ్మీర్‌లో కొంతభాగాన్ని దురాక్రమణచేసి, ఇప్పటికీ తన ఆక్రమణలోనే వుంచుకుని ఐక్య రాజ్యసమితి తీర్మానాన్ని ఉల్లంఘిస్తున్నది పాకిస్తానే. ఈకారణంచేతనే కాశ్మీర్ ప్రసక్తిని సంయుక్త ప్రకటనలోకి తీసుకురావడానికికూడా రష్యా అంగీకరించలేదు.

పాకిస్తాన్‌కు ఆర్థిక సహాయం చేయడానికి రష్యా అంగీకరించడం, నిరాయుధీకరణ, ప్రపంచ శాంతి మొదలైన ఉన్నతాదర్శాలపై ఉభయులకు ఏకాభిప్రాయం కుదరడం ఇవన్నీ పాకిస్తాన్‌కు సంతృప్తి కలిగించ గలిగినవి కావు. కాశ్మీర్ వివాదంపై రష్యన్ వైఖరిలో ఏ కొద్ది మార్పు కనబడినా అది సంతోషించి వుండేది. అదే జరగలేదు. కనుక, అయూబ్‌ఖాన్ మాస్కోయాత్ర నిష్ప్రయోజనమైందనే చెప్పవచ్చు.

క్విలన్‌కు సుమారు పదిమైళ్ళ దూరంలో వున్న కైత్‌కుజీ అనే గ్రామంలో నెహ్రూ స్మారక చిహ్నంగా స్థాపిస్తున్న ఇంగ్లీష్ భవనానికి రోటరీ గవర్నర్ శ్రీ జె. ఎం.బి. రోచ్ శంకుస్థాపన జరిపారు.

శాంతి చర్చలకు సైగాన్ షరతులు

కమ్యూనిస్టు సేనల ఉపసంహరణ జరగాలని దక్షిణ వియత్నాం ప్రకటన

సైగాన్, ఏప్రిల్ 12—

వియత్నాం సంక్షోభంపై చర్చలకు నిన్న దక్షిణ వియత్నాం ప్రభుత్వం షరతులను విధించింది. కమ్యూనిస్టు సేనలను, రాజకీయాధికారులను ముందుగా ఉపసంహరించుకొనవలెనని సైగాన్ ప్రభుత్వం కోరింది.

ఈ విషయాన్ని తెలియజేస్తూ ఫాన్‌హూక్వత్ ప్రభుత్వం ఒక అధికార ప్రకటన జారీ చేసింది.

అయితే, ప్రాథమిక చర్చలు జరగడానికి తమ కెట్టి అభ్యంతరం వుండబోదని సైగాన్ ప్రభుత్వం ప్రకటించింది.

వియత్‌కాంగ్ సేనలను, రాజకీయాధికారులను ఉపసంహరించుకోవాలని, దక్షిణ వియత్నాం ప్రభుత్వం కోరగల విషయాలలో ఇదే మొదటిదని. అది జరగనివిషయంలో అధికారయుతమైన శాంతిచర్చలు జరగజాలవని ఆ ప్రకటన స్పష్టంచేసింది.

బాల్టిమోర్‌లో ప్రెసిడెంట్ జాన్సన్ ప్రకటన చేసిన విమ్మట నాలుగు రోజులకు జాన్సన్ ప్రకటనను హానోయ్, పెకింగ్, మాస్కోలు తిరస్కరించిన తర్వాత దక్షిణ వియత్నాం ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది.

నిర్నిబంధమైన "చర్చల"కు అమెరికా సంసిద్ధంగా వున్నదని ప్రెసిడెంట్ జాన్సన్ ప్రకటించారని, అంటే ముందు షరతులు లేకుండా యుద్ధ విరమణకు అంగీకరించినట్టు కాజాలదని సైగాన్ వివరించింది.

ముందు షరతులను అంగీకరించి, పాటించిన పక్షంలో "యోగ్యమైన ప్రతినిధి"తోనే చర్చలు జరపడానికి దక్షిణ వియత్నాం సంసిద్ధం కాగలదని, ఉత్తర వియత్నాం జాతీయ విమోచన సమాఖ్యతో తాము సంభాషణలు జరపబోమని. దాన్ని తాము గుర్తించలేదని దక్షిణ వియత్నాం తన ప్రకటనలో స్పష్టం చేసింది.

"నిర్నిబంధమైన" వియత్నాం శాంతి చర్చలకు సంసిద్ధత వ్యక్తపరుస్తూ కిందటి వారంలో బాల్టిమోర్‌లో అమెరికా ప్రెసిడెంట్ జాన్సన్ చేసిన ప్రసంగంపై విభిన్న వ్యాఖ్యలు చేయబడిన దృష్ట్యా తన వైఖరిని పునరుద్ఘాటించడం అవసరమని సైగాన్ ప్రభుత్వం అభిప్రాయ పడినట్టు ఈ ప్రకటన తెల్పుతున్నది.

తమ దృష్టిలో జాతీయ విమోచన సమాఖ్య కేవలం ఉత్తర వియత్నాం కమ్యూనిస్టుల కీలుబొమ్మవంటిదని, అదే దక్షిణ వియత్నాం ప్రభుత్వంపై సాయుధ పోరాటాన్ని నడుపుతున్నదని, తమ దురుద్దేశాలను, సామ్రాజ్య విస్తరణ కాంక్షను నెరవేర్చుకొనడానికి ఆ సమాఖ్యను ఉత్తర వియత్నాం ఒక సాధనంగా ఉపయోగించుకొంటున్నదని సైగాన్ ప్రభుత్వం ఆరోపించింది.

జాన్సన్ ప్రకటనపై పెకింగ్ విమర్శ

వియత్నాంపై "నిర్నిబంధమైన చర్చ"లకు సంసిద్ధత ప్రకటిస్తూ ప్రెసిడెంట్ జాన్సన్ చేసిన ప్రసంగం శేనెపూసిన కత్తివంటిదని చైనా నిన్న అభివర్ణించింది.

ఈ ప్రతిపాదన మూడు ముందు షరతులతో కూడినదని పెకింగ్ పేర్కొన్నది.

"పీపుల్స్ డెయిలీ" పత్రిక నిన్న మొదటి పేటీలో ఒక వ్యాసాన్ని ప్రచురించింది. రచయిత పేరు "అర్జ్వర్" (ఒక కమ్యూనిస్టు ఉన్నతాధికారి ఈ పేరుతో వ్యాసాలు వ్రాస్తాడు)

అమెరికా ప్రతిపాదనను చైనా తిరస్కరించినట్టు ఈ వ్యాసం స్పష్టం చేస్తున్నది.

సంపాదకీయం రూపంలో ప్రచురితమైన ఈ వ్యాసం జాన్సన్ ప్రకటనపై పెకింగ్ చేసిన అధికారయుతమైన తొలివ్యాఖ్య.

వియత్నాం ప్రజలకు ఏవిధంగాకూడా ఆమోదయోగ్యంకాని షరతులను ప్రెసిడెంట్ జాన్సన్ విధించినట్టు ఈ వ్యాసం స్పష్టం చేస్తున్నది.

ఆ వ్యాసం ఇంకా ఇలా తెలియజేసింది:

"జాన్సన్ పెట్టిన షరతులివి (1) స్వతంత్రప్రతిపత్తిగల దక్షిణ వియత్నాం ఏర్పడాలి. (2) అమెరికన్ ఇంపీరియలిజంపై దక్షిణవియత్నాం ప్రజలు సాగిస్తున్న పోరాటానికి స్వస్తి చెప్పాలి (3) దక్షిణ వియత్నాంపై అమెరికా ఆధిపత్యం కొనసాగాలి.

"వియత్నాం నుంచి వైదొలగడానికి అమెరికన్ దురాక్రమణదారులు నిరాకరిస్తే మోర అవకాశాన్ని పొందడం తప్ప వీరికి మార్గాంతరం లేదు. వారిని వియత్నాం ప్రజలు అంతిమంగా గెంటివేస్తారు."

ఆస్ట్రేలియన్ ప్రధానికి క్రైస్తవ మతాధికార్ల విజ్ఞప్తి

సిడ్నీ, ఏప్రిల్ 12— వియత్నాం యుద్ధానికి స్వస్తిచెప్పి, రాయబారాలు జరిగేటట్టు చూడడానికి తన వలుకుబడిని వినియోగించాలని ఆస్ట్రేలియా ప్రధాని సర్ రాబర్ట్ మెంజీస్‌కు ఆంగ్లికన్ బిషప్‌లు విజ్ఞప్తి చేశారు.

తనకు 13 మంది బిషప్‌లు లేఖ వ్రాసిన ఒక లేఖకు సమాధానమిస్తూ సర్ రాబర్టు ఇలా పేర్కొన్నారు:

"ఉత్తర, దక్షిణ వియత్నాం ప్రభుత్వాల వైఖరుల గురించిగాని, చైనా, అమెరికా ప్రభుత్వాల వైఖరుల గురించిగాని యుక్తాయుక్త పరిశీలన జరపకుండా నిర్ధారణలకు రావడం ఆశ్చర్యకరం."

రెండవ లేఖలో బిషప్‌లు ఇలా తెలియజేశారు:

"ఉత్తర వియత్నాం చట్ట విరుద్ధమైన చర్యలు నిరంతం కొనసాగిస్తున్న నివయం నిజమే అయినప్పటికీ దక్షిణ వియత్నాం అనిందనీయమైనది కాదు."

"కమ్యూనిస్టు పార్టీని నిషేధించాలి"

ఐ. ఎన్. టి. యు. సి. ప్రధానకార్యదర్శి సూచన

బొంబాయి, ఏప్రిల్ 12— అతివాదులు, మితవాదులు అన్న భేదం లేకుండా మొత్తం కమ్యూనిస్టుపార్టీని నిషేధించాలని ఐ. ఎన్. టి. యు. సి ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రామానుజం సూచించారు.

మాస్కో, పెకింగ్‌ల మధ్య వున్న విభేదాలు ప్రతిఫలించడంవలనే కమ్యూనిస్టు పార్టీలో చీలికలు ఏర్పడ్డాయని, మాస్కో, పెకింగ్‌లు ఏకమైనప్పుడు కమ్యూనిస్టు పార్టీలోని రెండు వర్గాలు ఏకమైపోగలవని ఆయన చెప్పారు.

శ్రీ రామానుజంకు, శ్రీ జి. ఎన్. మేల్కోటేకు బొంబాయి జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నిన్న సన్మానంచేసింది.

ఆ సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ రామానుజం పై సూచనను చేశారు.

1963-64 లో బొంబాయి పోర్టు ట్రస్టుకు రు. 150.71 లక్షల లాభం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12—1963-64 సంవత్సరంలో బొంబాయిపోర్టుట్రస్టు నికరమిగులు రు. 150 71 లక్షలని పోర్టు పరిపాలకవర్గం వారు వార్షిక వివేదికలో తెలియజేశారు.

1963-64 లో ట్రస్టు ఆదాయం రు.1633.78 లక్షలు, వ్యయం రు. 1,483.02 లక్షలు.

గొల్వార-ఝబ్రి రంగంపై పాక్ సైన్యం సమీకరణ

పెద్దఎత్తున దాడికి నాందిఅని గ్రామస్తుల భయసందేహాలు

గౌహతి, ఏప్రిల్ 12— అస్సాం-తూర్పు పాకిస్తాన్ సరిహద్దుపై గొల్వారఝబ్రి రంగంలో 150 మైళ్ళ పొడవున పాకిస్తాన్ సైన్యాన్ని, స్థానిక పౌరసైన్యం (అన్సార్స్)ను సమీకరిస్తున్నట్టు, ఇంతో - పాకిస్తాన్ సరిహద్దుపై, కరీంగంజ్ రంగంలో పీక్షణాన్ని ఏమి జరగుతుందో తెలియని "ప్రశాంత పరిస్థితి" వున్నట్టు అధికార వర్గాలవారు వివరించారు.

గొల్వారఝబ్రి రంగంలో అనేక ప్రాంతాలలో తూర్పు పాకిస్తాన్‌లో కందకాలను, రక్షణ స్థావరాలను నిర్మించారు. ఒకప్పుడు రెండు దేశాల మధ్య సహజ సరిహద్దుగావున్న దట్టమైన అడవిని పూర్తిగా నరికివేసి సైన్యపార రక్షణ దళాలు స్వేచ్ఛగా త్వరితగతిన ప్రయాణం చేయడానికి అనువుగా నిర్దేశించేసినట్టు ఆ ప్రాంతంలో పర్యటించిన టి.టి.ఐ విలేకరి స్వయంగా చూశారు.

ఈ రంగంలో తూర్పు పాకిస్తాన్ గ్రామాలలో ముస్లిమేతర జనాభాను తరుమడం చేశారు. ఇండియా నుంచి వచ్చిన "భటియాలు" ఆ గ్రామాలలో పునరావాసం కల్పించారు. సరిహద్దు ప్రాంతాలలో ఎంతో కాలంనుంచి నివసిస్తున్న "భటియాలు" ఆ ప్రాంతం నైసర్గిక స్వరూపం పూర్తిగా తెలుసు. వారికి ఇప్పుడు ఆధునిక ఆయుధాలను వినియోగించడంలో శిక్షణ యిస్తున్నట్టు అధికార వర్గాలవారు చెబుతున్నారు.

పట్టవగణ ఇండియాభాగంలోని గ్రామాలపై దాడిచేసి, పశువులను అపహరించడం, అదేవిధంగా అనేక సాయుధ దాడులు చేయడం, సమీపభవిష్యత్తులో పాకిస్తాన్ పెద్ద ఎత్తున దాడి చేయడానికి పూర్వరంగంగా గ్రామస్తులు భావిస్తున్నారు.

నౌకల డీసెల్ ఇంజన్‌ల ఫ్యాక్టరీ

విశాఖపట్నం, కొచ్చిన్‌లు పరిశీలనలో కలవట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12—నౌకల డీసెల్ ఇంజన్‌ల కర్మాగారాన్ని స్థాపించడానికి అనువైన స్థలాన్ని నిర్ణయించడంలో విశాఖపట్నం, కొచ్చిన్‌లు పరిశీలనలో కలవని నేడు లోక సభలో రక్షణోత్పత్తి శాఖ మంత్రి శ్రీ ఎ.ఎం. థామస్ తెలియజేశారు.

ఈ కర్మాగారాన్ని పశ్చిమ జర్మనీ సంస్థ సహకారంతో నెలకొల్పారు.

ఉపాధ్యాయులకు కరవుభత్యం సమస్య

కేంద్రం పూర్తి బాధ్యతవహించజాలదని లక్నో పత్రికా గోష్ఠిలో శ్రీ టి.టి.కె. వివరణ

లక్నో, ఏప్రిల్ 12—

ఉపాధ్యాయుల కోరికలను నెరవేర్చడంలో కేంద్రప్రభుత్వం పూర్తి బాధ్యతను స్వీకరించడం అసాధ్యమని ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నిన్న ఇక్కడ చెప్పారు.

ఈ విషయాన్ని శ్రీ కృష్ణమాచారి పత్రికా గోష్ఠిలో తెలియజేశారు.

ముఖ్యమంత్రిణి శ్రీమతి సుచేతా కృపలానీతో, రాష్ట్ర ప్రభుత్వాధికారులతో నాల్గవ ప్రణాళిక గురించి శ్రీ కృష్ణమాచారి రెండు రోజుల చర్చలు నిన్న సమాప్తమైనాయి.

ప్రయివేటు సెక్టర్ ఉపాధ్యాయులకు కరవుభత్యం చెల్లించే సమస్య బృహత్తరమైనదని, ఉపాధ్యాయుల జీతాలు తక్కువగా వున్నవనడం నిర్వివాదమని, అయితే, దాన్ని ఎలా సమకూర్చుకోవాలన్నదే ప్రశ్నఅని శ్రీ కృష్ణమాచారి పేర్కొన్నారు.

ఉపాధ్యాయుల వాంఛాలవిషయమై కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా బిల్లులను తన దృష్టికి తీసుకొనిరాగా, శ్రీ కృష్ణమాచారి ఇలా అన్నారు:.

"నాసహచరులకు నాకు విరోధాలు లేవు. కాని ఆర్థిక మంత్రిగా నేను ప్రతి రాష్ట్రానికి కావలసిన డబ్బును చూడాలి. కరవు భత్యమిచ్చే సమస్య ఉత్తరప్రదేశ్ ఒక్కదానికే పరిమితం కాదు.

"ఏ సహాయం చేయాలన్నా హేతుబద్ధమైన పద్ధతి వుండాలి. ఇట్టి అవసరాలకు నిధులను సమీకరించు కొనవలసింది రాష్ట్రమే."

గుజరాత్‌లో కొత్త లైట్‌హౌస్

భుజ్, (గుజరాత్), ఏప్రిల్ 12—కచ్ ఆఖాతంలోకల ఖదీర్ రేవువద్ద పదకొండు లక్షల వ్యయంతో నిర్మితమైన లైట్‌హౌస్ ఇటీవల ప్రారంభించబడింది.

ఈ లైట్‌హౌస్ ఎత్తు 150 అడుగులు. ఇండియాలో అధునిక పద్ధతులలో నిర్మించిన లైట్‌హౌస్‌లలో ఇదే పెద్దది.

ఈ లైట్ హౌస్‌కు వవర్ జనరేటర్ కూడా కలదు. చుట్టూ ఇరవై అయిదు మైళ్ళ వరకు దీని కాంతి కనిపిస్తుంది.

బీహార్ భారత్ సేవక్ సమాజ్

పాట్నా, ఏప్రిల్ 12— 16 వ తేదీనుంచి ప్రారంభం కానున్న బీహార్ రాష్ట్ర భారత్ సేవక్ సమాజ్ వారి మూడు రోజుల వార్షిక సమావేశాలకు కేంద్ర హోంశాఖామంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రారంభోత్సవం చేస్తారు.

బీహార్ గవర్నర్ శ్రీ ఎం. ఎ. అయ్యంగార్, ముఖ్యమంత్రి శ్రీ కె. బి. సాహే సమావేశాలలో ప్రసంగిస్తారు.

బి ఎస్. ఎస్. వారి యువక సమావేశానికి కేంద్రరైల్వేశాఖలో మంత్రి డాక్టర్ రాం సుభగ్‌సింగ్ ప్రారంభోత్సవం చేస్తారు

అవినీతి నిర్మూలన, కట్నపు రూపు మాపుట, సమైక్యతకు సంబంధించిన మార్గాలను ఈ మూడురోజుల సమావేశంవారు చర్చిస్తారు.

తూర్పు పాకిస్తాన్ మైనారిటీల వలస సమస్య

పరిశీలనకు కేంద్ర సంఘం కలకత్తాలో సమావేశం

కలకత్తా ఏప్రిల్ 12—తూర్పు పాకిస్తాన్ నుంచి ఇండియాకు వలసవస్తున్న అల్పసంఖ్యాక వర్గాల విషయమై దర్యాప్తు జరపడానికి భారత ప్రభుత్వం నియమించిన ప్రత్యేక సంఘం రేపు కలకత్తాలో సమావేశమై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ అధికారులవద్ద అవసరమైన సమాచారం సేకరిస్తుంది.

ఈ దర్యాప్తు సంఘంలో శ్రీ జె. ఎల్. కపూర్ (సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి) శ్రీ రేబుపాద ముఖర్జీ (కలకత్తా హైకోర్టు మాజీ న్యాయమూర్తి), శ్రీ జస్టిస్ ఎ. హెచ్. ఖాన్ (మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి) వున్నారు.

ఈ దర్యాప్తు సంఘం ఈ క్రింది విషయాలను పరిశీలిస్తుంది.

1. వలసరావడానికి దారితీసిన పరిస్థితులు, అ పరిస్థితుల స్వభావం. వాటివల్ల ఉత్పన్నమైన పరిణామం.

2. వలస నిరోధానికి గైకొనదగు చర్యలు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి పర్యటన

హైదరాబాద్, ఏప్రిల్ 12— ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హైదరాబాద్ నుంచి 21 వ తేదీన ఢిల్లీ వెడతారు 22, 23, 24 తేదీలలో ఆయన అక్కడ పైనాన్స్ కమిషన్ సమావేశానికి, నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సమావేశానికి హాజరవుతారు, 25 వ తేదీన తిరిగి హైదరాబాద్ వస్తారు.

వచ్చే జనరల్ ఎన్నికలకు ముందే మహారాష్ట్రతో గోవా విలీనీకరణ

—శ్రీ వి. పి. నాయక్ ఆశాభావం

పూనా, ఏప్రిల్ 12—

మహారాష్ట్రతో గోవాను విలీనంచేసే సమస్య వచ్చే జనరల్ ఎన్నికలలోగా పరిష్కృతం కాగలదన్న ఆశాభావాన్ని ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ నిన్న వ్యక్తపరచారు.

శ్రీ నాయక్ ఇక్కడ పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ, బెల్గాం, కార్వార్‌లకు సంబంధించిన సరిహద్దు వివాదాన్ని ఎనిమిది మాసాలలోనే పరిష్కరించేటట్టు చూడగలమని ప్రధాని ఇదివరకే హామీ విచ్చారన్నారు.

ఇప్పటికి అయిదుమాసాలు గడిచి పోయాయని, రానున్న మూడు మాసాలలో వివాద పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తగుచర్యలు గైకొనగలదని ఆశిస్తున్నానని శ్రీ నాయక్ తెలిపారు.

ఆహార ధాన్యాల ధరల విస్ఫోటనంగురించి ప్రస్తావిస్తూ వర్షాకాలంలోగానే అంతుపట్టని పరిస్థితులు గైకొనడం అవసరమని శ్రీ నాయక్ తెలిపారు.

ఒక ఏడాది ముందే ధరలపై నిర్ణయిస్తే అధికోత్పత్తి సాధనకై రైతు మరింత ఉత్సాహంతో కృషిచేయడానికి అవకాశం వుంటుందని ఆయన అన్నారు. ధరలు మరింత లాభదాయకంగా వుండేటట్టు చూడాలని ఆయన అన్నారు.

పంజాబ్ విశ్వవిద్యాలయంలో సమ్మె

మరొక 22 మంది అరెస్టు

చండీఘర్, ఏప్రిల్ 12—పంజాబ్ విశ్వవిద్యాలయం ఉద్యోగులలో సమ్మె చేస్తున్నవారిలో 23 మందిని నిన్న అరెస్టు చేశారు. 144 సెక్షన్‌కింద జారీఅయిన నిషేధాజ్ఞను ఉల్లంఘించి విశ్వవిద్యాలయం ఆవరణలో ప్రదర్శనలు జరిపినందుకుగాను వీరిని అరెస్టు చేశారు.

తమ విధుల నిర్వహణలో ప్రభుత్వోద్యోగులకు ఆటంకాలు కల్పించారన్న అభియోగాన్ని వీరిలో కొంతమందిపైన పోలీసులు మోపారు.

ఇంతవరకు అరెస్టయిన పంజాబ్ విశ్వవిద్యాలయం ఉద్యోగులు 62 మంది.

రీడరేవుల కార్మికులకు తాత్కాలిక సహాయం

కలకత్తా, ఏప్రిల్ 12—ఓడ రేవుల, డాక్ కార్మికుల వేతన నిర్ణాయక సంఘం అన్ని తరగతుల కార్మికులకు నీడు రూపాయల ఎనభై పైసల తాత్కాలిక సహాయాన్ని అందచేయాలని సిఫార్సు చేసింది.

పరిశీలన నిమిత్తం ప్రభుత్వానికి ఈ సిఫార్సును పంపించింది.

చేనేత వారోత్సవాలు

విజయవాడలో 11 వ చేనేత వస్త్ర ప్రదర్శనకు శ్రీ కాసిన బసవరాజు ఆదివారంనాడు ప్రారంభోత్సవం చేస్తున్నప్పటి ఫొటో

చేనేత పరిశ్రమాభివృద్ధికై ప్రభుత్వం నియమించిన అఖిల భారత చేనేత బోర్డు పక్షంగా ఏర్పాటు చేసిన అభివృద్ధి ప్రణాళికలో చేనేత వస్త్రాహంకూడా ఒకటి. ఈ పథకం చేనేత పరిశ్రమ పురోభివృద్ధికి చేనేత సహకారాల సంఘాల ప్రగతికి ఎంతో ఉపకరించింది. చేనేత సహకార సంఘాల

శ్రీ
పంతం పాపయ్య,
(అధ్యక్షుడు, హైదరాబాద్ కేంద్ర చేనేత సహకార సంఘం)

ద్వారా ఉత్పత్తిచెస్తున్న చేనేతవస్త్రాల మన్నిక, నాణ్యత, పక్కా రంగులను గురించి విరివిగా ప్రచారం జరగడం అవసరం.

చేనేత వస్త్రాలలో ప్రభుత్వం ప్రచారం జరుపుకోవడానికి కావలసిన ఖర్చులు ఈ పథకం ద్వారా ఇవ్వడమే గాక ప్రత్యేక రిబేట్ కూడా మంజూరుచేసి, చేనేత వస్త్రాలు విరివిగా విడుదలవడానికి ఎంతో సహాయపడుతున్నది. ఈ పథకం ఆయా రాష్ట్ర కేంద్ర చేనేత సహకారసంఘాలకే గాక, ప్రాథమిక సంఘాలకు కూడా వర్తింపజేస్తున్నందున ఎంతో లాభదాయకంగా ఉంటున్నది.

ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, వారు అత్యధిక జనసంఖ్యగల పల్లెలకు, బస్తీలకు వెళ్ళి, చేనేత వస్త్రాలను ఆ ప్రదేశాలలో ప్రదర్శించి, చేనేత వస్త్రాల మన్నిక, నాణ్యతలను విశదీకరణచేసి, ప్రజలలో చేనేత వస్త్రాల ప్రాముఖ్యత తెలపడం జరుగుతున్నది. ఈ పథకంవల్ల చేనేత వారిలోనే గాక మిల్లు వస్త్రాలపైగల మక్కువతో చేనేత వస్త్రాలు ధరించడానికి విముఖత చెందేవారు కూడా ప్రచారంవల్ల కొంత వాస్తవదృక్పథం కలిగి చేనేత వస్త్రాలను వాడడానికి తగు ప్రోద్బలం కలుగుతున్నది.

చేనేత సహకారసంఘాలు కూడా ప్రస్తుత పరిస్థితులలో ఆర్థిక స్థోమత సరిగా లేనందున తమ సభ్యులకు పని కల్పించే స్థితిలోలేవు. వాటికి ప్రభుత్వం దీర్ఘకాలిక అప్పులు ఇచ్చి వాటి ఆర్థిక స్థోమత బాగుపడేవరకు ఆ అప్పుల నుంచి లబించే వడ్డీని వసూలు చేసుకొని అప్పులను చేనేత సంఘాల ఉత్పత్తిపై, మార్కెటింగ్‌పై ఉపయోగించడానికి సర్వవిధాల తోడ్పడినందే చేనేత సహకార సంఘాలు అభివృద్ధి పొంది తదితర సహకార సంస్థల కంటే ముందంజగా పురోగమించ గలవు.

చేనేత వస్త్రాలు ప్రజలకు చౌక ధరలకు లభించడానికి ప్రభుత్వం రిబేట్ సౌకర్యం కల్పించి, పరిశ్రమకు తగు ప్రచారం జరగడానికి అనువుగా దేశమంతటా చేనేత వారోత్సవాలను జరపడం ముదావహం. ఈ వారోత్సవాల ఆశయాలు, అభిప్రాయాలు నెరవేరడానికి చేనేత రంగంలోని ప్రతి వ్యక్తి మనఃపూర్వకంగా కృషి చేయవలసి వున్నది.

యుగ యుగాలుగా భారతదేశ కళాపోషకతను దేశ దేశాలకు వ్యాపింపజేసి, లక్షలాది చేనేత ప్రజలకు జీవనాధారమై వున్న చేనేత పరిశ్రమ ప్రాధాన్యత ప్రజలు గుర్తించి వారి అవసరాలను కుటీర పరిశ్రమల ఉత్పత్తులతో తీర్చుకొనడం, పరోక్షంగా వారు నిరోద్యోగ సమస్యలకు ఎలాతోడ్పడుతున్నారో ఈ సందర్భంలో గుర్తించవలసి వున్నది.

ఈ విధంగా ప్రజల దృష్టిని ఆకర్షించి, ప్రభుత్వాజ్ఞలను గుర్తుకుతెచ్చి పారిశ్రామికుల కర్తవ్యాన్ని బోధించడానికి ప్రతి సంవత్సరం చేస్తున్న ఈ చేనేత వారోత్సవాలు, చేనేత పరిశ్రమ ప్రగతిలో ఎంతో ముఖ్యమయినవి. ఇవి జాతీయార్థిక వికాసానికి తోడ్పడుతున్నాయనడంలో సందేహం లేదు.

ఈ 11వ అఖిలభారత చేనేతవారోత్సవాలు విజయవంతంగా నిర్వహింపబడి చేనేత రంగానికి ఒక కొత్త మలుపుతిప్పి చేనేత పారిశ్రామికుని కుటీరంలో కొత్తవెలుగులు ప్రసరింపచేయగలవని ఆశిద్దాం.

గౌహతి రిఫైనరీలో మార్పిలో అధికోత్పత్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12— గౌహతిలోని పమురు శుద్ధి కర్మాగారంలో మార్పి నెలలో అధికోత్పత్తి జరిగింది.

ఆ నెలలో 83 వేల టన్నుల క్రూడాయిల్ ఈ కర్మాగారంలో శుద్ధి అయింది.

ఈ సంవత్సరమంతా ఇదే రేటున అధికోత్పత్తి జరగగలదని ఆశిస్తున్నారు.

మున్సిపల్ కార్పొరేషన్ల ఆర్థిక సౌష్ఠవం

మెరుగుపరచడానికి చర్యలు గైకొనాలని కేంద్రానికి మేయర్‌ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12—

మున్సిపల్ కార్పొరేషన్‌ల ఆర్థికస్థితిగతులను మెరుగుపరచడానికి అవసరమైన చర్యలను గైకొనవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి అఖిలభారత మేయర్‌ల కౌన్సిల్ కార్యవర్గం నిన్న విజ్ఞప్తిచేసింది.

కార్యవర్గం సమావేశం నిన్న ఇక్కడ ముగిసింది.

సివిల్ కార్పొరేషన్ ప్రాంతాలలో వున్న పాఠశాలలు, ప్రసూతి కేంద్రాలు, అంటువ్యాధుల ఆసుపత్రులు మొదలైన వాటి నిర్వహణకు ఆర్థిక వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం భరించాలని కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

పాఠశాలలు నిర్మించడానికి, వాటి లేబరేటరీలో పరికరాలను సమకూర్చడానికి కార్పొరేషన్‌లకు ప్రభుత్వం సహాయం అందజేయాలని కూడా కార్యవర్గం కోరింది.

కార్పొరేషన్‌ల ఉద్యోగులకు అదనపు కరువు భత్యాన్ని చెల్లించడం వలన అయ్యే అదనపు వ్యయాన్ని భరించడానికి కార్పొరేషన్‌లకు గ్రాంటులు ఇవ్వాలని, తమ తమ భవనాలమీద సివిల్ పన్నులను రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం కార్పొరేషన్‌ల చెల్లించాలని కార్యవర్గం అభ్యర్థించింది.

బొంబాయి, మద్రాసు, హైదరాబాద్ గ్వాలియర్, ఢిల్లీల మేయర్‌లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ మృతికి శ్రీ గొతు లచ్చన్న సంతాపం

హైదరాబాద్, ఏప్రిల్ 12— కేంద్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్

వనితావని

ప్రతి మంగళవారం ప్రచురణ

రజతోత్సవం జరుపుకుంటున్న ఉత్తమ సంస్థ:

బందరు మహిళా సేవామండలి

ఆంధ్రదేశంలో అనేక సంస్థలు, పంచాయతీ అవసరాలకంగా స్థాపించబడి అచిరకాలంలోనే అదృశ్యమవుతున్నాయి. కారణం పరిశీలిస్తే తగిన ప్రోత్సాహం లభించకపోవడం, సంఘం స్థాపించి నప్పుడున్న ఉత్సాహం క్రమేపి సన్నగిల్లడం తరచు జరుగుతుండడం పరిపాటి. ప్రతి పట్టణంలోను నామమాత్రంగా నిలిచి వున్న సంఘాల వందల సంఖ్యలో లెక్కకు వచ్చినా వీటి కార్యక్రమాలు చేపట్టి నిర్వహణలో అభివృద్ధిని సాధించి ప్రజల సామ భూతిని, సహకారాన్ని పొందే సంఘాలు బహు స్వల్పంగా కానవస్తాయి. అవిధంగా నిరంతరం నిష్ఠారాహిత్యతో అనేకాలైన అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరిపి ఆదర్శప్రాయంగా నిరాటిల్లుతూ ఆత్మగౌరవంలో అంతస్థులు పెంపుకున్న బందరు మహిళాసేవా మండలి ఒకటని చెప్పక తప్పదు.

శ్రీ
విడియాల
చంద్రశేఖరరావు

1939 లో డాక్టర్ పట్టాభి సీతారామయ్య వంటుగారి పలహా, సహకారాలతో అటంకాలే ఏర్పడ్డాయి. స్థాపించుకున్న మండలిని నిర్వహించుకొనుటకు ఆర్థికబలం సమాత్రం సరిపోవడంలేదు. పత్యులమీద వచ్చే ఆదాయం నెలకు రెండు రూపాయలున్నర. శ్రీమతి పురాణం కనకమ్మగారి భవనంలో సమావేశమయ్యేవారు. ఆర్థిక బలం లేకపోవడంవల్ల మండలికి అగ్రిత వసతం కూడా లేదు.

మండలికి అనుబంధ సంస్థగా వున్న "శ్రీకృష్ణబాల నాట్యమండలి" వారు ప్రదర్శనలలో దాగరణకు, పేరంటములకు, పండుగలకు నాటక ప్రదర్శనాలిచ్చి కొంత ధనం ఆర్జించారు. ఆ తరువాత 1940 ఫిబ్రవరి 18 వ తేదీన పబ్లిసిటీలోని పాసారాయ నిర్మాణ ఘట్టం ప్రదర్శించి వందరూపాయలు ఆర్జించారు. ఆ ధనంతో మండలి కార్యాలయమునకు ఒక బంబ్రోతును నెలకు నాలుగు రూపాయలు ఇచ్చి ఏర్పాటు చేసుకున్నారు.

పత్యుల సంఖ్య పెరుగుతూ వచ్చింది సహకరించే దిన, వార, పక్ష, మాస పత్రికలు తెప్పించుకునేవారు.

శ్రీమతి పురాణం కనకమ్మగారు తమ పట్టుమిషనుమీద మండలి పత్యురాండ్రకు పట్టువస్త్రాలు, యంత్రాయిడరీ వలపంచలు అల్లడం మొదలగునవి నేర్పించారు. తయారు చేసిన వస్తువులను విరుపేదపిల్లలకు ఉచితంగా బహూకరించేవారు.

భారత స్వాతంత్ర్య పోరాటంలో రాట్నం వడకడం ఒక ఉద్యమంగా ప్రచారంలో వున్నది. శ్రీమతి పోతరాజు సత్యవతమ్మ తాను తయారు చేసుకున్న నూలుతో ఇద్దరు వస్త్రాలు ధరించి ఆదర్శంగా వ్యవహరించేవారు. మండలి పత్యులను ఆహ్వానించి వారి గృహంలో పత్యులకు రాట్నం వడకడం నేర్పించారు. మండలి ధనంతో రాట్నాలు కొని పత్యులు నూలు వడకడంలో ప్రావీణ్యం సంపాదించారు. వస్త్రాలు కూడా వారే స్వయంగా తయారుచేసి హరిజనవాడలలో పేద హరిజన బాల బాలికలకు పంచిపెట్టేవారు.

"లక్ష్మీదేవతలు"

ఈ కార్యక్రమాలు అందరినీ అమితంగా ఆకర్షించాయి. ఆరోజులలో మండలి పత్యులను "లక్ష్మీదేవతలు" అని పిలుస్తుండేవారు. ఆదర్శవంతమైన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల అపూర్వ పలితాలను పొంది ప్రజలలో గాఢంగా నాటుకుపోయిన "అపోహ"లను తొలగించుకున్నారు.

దిన దినం పత్యుల సంఖ్య పెరిగిపోయింది. ప్రతిరోజూ సూత్ర యజ్ఞంలో పత్యులు, అభిమానులు వందలాది మంది పాల్గొనేవారు. ఆదాయం అశించిన మేరకన్నా అధికమయ్యింది.

1942లో మండలికి ఒక భవనం అవసరం తీసుకొని అందులో ఉచిత గ్రంథాలయం నెలకొల్పి "కస్తూరిబా గ్రంథాలయానికి అని నామకరణం చేశారు. పురాణ గ్రంథాలు ఎక్కువగా వసించేవారు. గ్రంథాలయమునకు శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య ప్రారంభోత్సవం గావించారు.

గత 23 సంవత్సరాలు మండలి అధ్యక్షురాలుగా వ్యవహరిస్తున్న శ్రీమతి అవటపల్లె రాజ్యలక్ష్మమ్మ

స్థాపించబడిన మహిళాసేవామండలి ఏప్రిల్ 12వ తేదీన రజతోత్సవం జరుపుకుంటుందన్నదే అందించిన ఆంధ్రుడులేరు.

శ్రీమతులు దుల్ల వెంకటరమణమ్మ, మల్లాది వెంకటరమణమ్మ, పోతరాజు సత్యవతమ్మగార్లు బందరులో మహిళాసేవామండలి పోతదాన్ని నెలకొల్పవలెనని సంకల్పించుకొని స్థానికంగావున్న కొందరు మహిళలను కలుసుకొని మండలి ఆశయాలు వారికి నచ్చచెప్పి ఒప్పించి డాక్టర్ పట్టాభిగారి సలహామేరకూడా కోరారు. అందుకువారు సంతోషించి రాజకీయ పార్టీలకు దూరంగా వుండాలని సలహానిచ్చి మండలి స్థాపనకు సహకరించారు.

1939 నవంబర్ 28 తేదీన శ్రీమతి పోతరాజు సత్యవతమ్మగారి గృహంలో సమావేశమై "మహిళాసేవామండలి" స్థాపించి నిబంధనలను రూపొందించారు. మండలి పవిత్ర ఆశయాలతో శ్రీ జనాభ్యుదయం, బాల పంచేమం ముఖ్యమైనవిగా మండలి భావించి ప్రచారం గావించినది.

డాక్టర్ పట్టాభి సీతారామయ్య, శ్రీమతి పోతరాజు రాజేశ్వరమ్మగారు అధ్యక్షతన మహిళా సేవా మండలి ప్రారంభించబడినది. శ్రీమతులు మోటుపల్లి రాజాబాయమ్మ, రాజీపట్నం సత్యవతమ్మ, పోతరాజు సత్యవతమ్మ, మల్లాది వెంకటరమణమ్మ, దుల్లా వెంకటరమణమ్మ, పురాణం కనకమ్మ, ఆదంట క్యామలాంబ, కీతంరాజు శేషమ్మగార్లు కార్య నిర్వాహక సంఘం సభ్యురాండ్రుగా ఎన్నికై మండలి అభివృద్ధికి పాటుపడ్డారు.

1940 నుంచి 43 వరకు శ్రీమతి దుల్లా వెంకటరమణమ్మ మండలి అధ్యక్షురాలుగా వ్యవహరించారు. అతడువాత 1943 నుంచి శ్రీమతి అవటపల్లి రాజ్యలక్ష్మమ్మ అధ్యక్షురాలుగా శ్రీమతి దుల్లా వెంకటరమణమ్మ ప్రధాన కార్యదర్శిగా నేటివరకు వ్యవహరిస్తున్నారు.

పరిహాసాలు

ఏదైనా ఒక పనిని ప్రారంభించి పనిని అనేకాలైన అడ్డులు, అవాంతరాలు ఏర్పడడం సహజం. అవి ఏర్పడ్డప్పుడే స్థానిక పత్యులు మనోధైర్యంతో ముందుకు సాగిపోతే చిరకాలం ఆ సంఘాలు మనగలుగుతాయి.

మహిళా సేవామండలిని స్థాపించినప్పుడు కూడా అంతులేని అవాంతరాలు అన్నమయ్యాయి, పత్యురాండ్ర సంఖ్యను పెంచాలనుకొని ప్రచారానికిపోతే ఈ మండలిలో ఎవరు చేరకపోగా సహకారంచేయడం ప్రారంభించారు. "మహిళలు గృహకృత్యాలు తీసుకొనక మహిళా సంఘాలు ఎందుకు" అని కొందరు "గొడుగు ధరించి చెప్పులు వేసుకుని ఊరంతా బలాదూరు తిరగడానికా" అని హేళనకొందరు "ఈ సంఘాలన్నాళ్ళు ఇంటిలో పట్టి వస్త్రాలు మాడిపోతాయి" అన్నారు కొందరు.

"అదిలోనే హంసపాదమన్నట్లు" అన్ని ఆటంకాలు ఏర్పడ్డాయి. స్థాపించుకున్న మండలిని నిర్వహించుకొనుటకు ఆర్థికబలం సమాత్రం సరిపోవడంలేదు. పత్యులమీద వచ్చే ఆదాయం నెలకు రెండు రూపాయలున్నర. శ్రీమతి పురాణం కనకమ్మగారి భవనంలో సమావేశమయ్యేవారు. ఆర్థిక బలం లేకపోవడంవల్ల మండలికి అగ్రిత వసతం కూడా లేదు.

బందరు మహిళామండలి భవనం

చేయడానికి ఉపక్రమించారు. ప్రాథమిక శిక్షణ విధానం నేర్పించి శతగాత్రులకు శోర్వడ్డారు.

ఇలాటి ప్రజాహిత కార్యక్రమాలు చేయడం వల్ల ఈ మహిళా సేవా మండలి ఆంధ్రదేశంలో అభిమానాన్ని పొందినది.

పచ్చతోరణాలు

అనేకమంది దాతలు మండలి కృషిని అభినందించి వస్తు, ధన రూపాలలో విరాళం ఇవ్వడం ప్రారంభించారు. మండలికి కావలసిన సాధన సంపత్తి అమరినది. 1947 లో మహిళా సేవా మండలిని రిజిస్టర్ చేయించారు. పత్యులు చేర్లు కట్టుకొని "వాణీ మహిళా కాపేట్ ఇండస్ట్రీస్ డిపో" నెలకొల్పుకొన్నారు.

1955 నాటికి మండలి మూలధనం అరువేలకు మించినది. మండలి స్వంత భవన నిర్మాణానికి 235 గజాల స్థలం రెండువేల రూపాయలతో కొన్నారు. నాలానందమునకు ప్రత్యేకించి 21 వందల రూపాయలతో 466 గజాల స్థలం సమకూర్చారు. డాక్టర్ పట్టాభి సతీమణి శ్రీమతి రాజేశ్వరమ్మ గౌరవార్థంగా నేనకు చిహ్నంగా "రాజేశ్వరీ బాలవిహార్" అనే పేరుతో పిల్లల ఆటస్థలం నడుపబడుతున్నది.

శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ ఆధ్వర్యాన కేంద్రంలో "సోషల్ వెల్ఫేర్ బోర్డు" ఏర్పడి పని చేస్తోంది. 1955 లో ఈ మండలికి రెండువేల గ్రాంటు మంజూరుచేశారు.

డాక్టర్ పట్టాభి "బాలవిహార్"కు 1001 రూపాయలు విరాళంగా మండలికి అందజేశారు. 1958లో మండలికి స్వంతభవనం ఏర్పడినది. సంవత్సరమునకు 16 వందల రూపాయల కొన్నుల 62 నుంచి ఇప్పటివరకు ఎనిమిది వేలరూపాయల గ్రాంటు సెంట్రల్ సోషల్ వెల్ఫేర్ బోర్డు యిచ్చినది.

ఆఫీసు ఫర్నిచర్, బాలవిహార్‌కు అవసరమైన వస్తువులు, కుట్టుమిషన్లు ఇంకా అనేకం కొని ఉపయోగించుకొంటున్నారు. 1959లో లెమ్ పరిశ్రమను ప్రారంభించారు. ధనాభావంవల్ల అది ప్రస్తుతం పనిచేయడంలేదు.

గ్రంథాలయం, పఠనాలయం, బాలానందం, నర్సరీస్కూల్, హిందీ, కుట్టు చేతిపనులు శిక్షణాతరగతులు మండలిలో ఆదర్శప్రాయంగా నిర్వహిస్తున్నారు. "బాలవిహార్"లో భవనమును నిర్మించి ఉచిత ఆరోగ్య పరీక్షా కేంద్రమును స్థాపించారు.

నెలకు రెండురూపాయల ఎనిమిది అణాల ఆదాయంతో ప్రారంభించబడిన బందరు మహిళాసేవా సంఘం దినదిన ప్రవర్ధమానమై రజతోత్సవం జరుపుకొంటున్నది. 250 మంది సభ్యులు. 50 మంది బాల సభ్యులలో కళకళలాడుతూ 40 వేల రూపాయల స్థిరవరాస్తులతో నిత్యకళ్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతోంది.

"ఆత్మవిశ్వాసంతో శక్తిని వినియోగించి ముందుకు సాగిపోతుంటే ధనం దానంతట అదే వస్తుంది" అనే సూక్తి ఈ మండలి విషయంలో నిజమైంది.

మండలికి 23 సంవత్సరాల నుంచి అధ్యక్షురాలుగా వున్న శ్రీమతి అవటపల్లె రాజ్యలక్ష్మమ్మ, ప్రధానకార్యదర్శినిగా వ్యవహరిస్తున్న శ్రీమతి దుల్ల వెంకటరమణమ్మగార్లు అన్నివిధాల అభినందనీయులు.

గత 23 సంవత్సరాలు మండలి కార్యదర్శినిగా వ్యవహరిస్తున్న శ్రీమతి దుల్ల వెంకటరమణమ్మ

బందరు సర్వోదయ కేంద్రం వార్షికోత్సవం

బందరు, ఏప్రిల్ 11—స్థానిక సర్వోదయ కేంద్ర ప్రథమ వార్షికోత్సవానికి డాక్టర్ వెంపటి సూర్యనారాయణ ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు. సర్వోదయ ఆశయాలను, గ్రామీణుల అభివృద్ధికి సర్వోదయ ఉద్యమం చేస్తున్న కృషిని ఆయన వివరించారు.

నవ్వారు నేత శిక్షణ తరగతులకు శ్రీ సూర్యనారాయణ ప్రారంభోత్సవం చేశారు. సర్వోదయ కేంద్రం ఒక ప్రాథమిక పాఠశాలను, కుట్టు, నూలు వడకడం శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నదని ఆ కేంద్రం నివేదికలో వివరించారు.

విశాఖలో సర్వోదయ పక్షం ప్రారంభం

విశాఖ, ఏప్రిల్ 11—

విశాఖ గాంధీ తత్వ ప్రచార కేంద్రంలో శ్రీ గెడ్డం పన్నాలిరావు అధ్యక్షతన సర్వోదయ పక్ష సమావేశం జరిగింది. డాక్టర్ ఎం. వి. కృష్ణారావు ప్రారంభించారు. శ్రీ రుద్రరాజు సత్యనారాయణరావు, శ్రీ అవిదరాహం, శ్రీ హీరాలాల్ జైన్ నిర్మాణ కార్యక్రమం వివరించారు. అధ్యక్షులు శ్రీ పన్నాలిరావు జిల్లా అంతటా కార్యకర్తలు మద్య నిషేధం, భూదానం భాక్తి ప్రచారం మున్నగునవి 15 రోజులు పాద యాత్ర ద్వారా ప్రచారం చేయవలెనన్నారు.

శ్రీ కర్రి రామమూర్తి వందన సమర్పణ చేశారు.

మద్రాసు వ్యవసాయ మంత్రి శ్రీ పి కక్కన్ ఏప్రిల్ 11 వ తేదీన మాట్లాడుతూ నాల్గవ ప్రణాళిక కాలంలో ఏటా రెండు లక్షల ఎకరాలకు భూసార పరిరక్షణ కార్యక్రమాన్ని విస్తరింపజేయదలచినట్టు తెలియజేశారు.

హైదరాబాదులో జరుగనున్న భారతీయ రచయిత్రుల మహాసభ

ఈ నెల 25,26, 27 తేదీలలో హైదరాబాదులో అఖిల భారత రచయిత్రుల సమాఖ్య మహాసభలు జరుగనున్న సందర్భంలో ఈ వ్యాసం ప్రచురిస్తున్నాము. ఉదాత్తాదర్శాలతో, స్త్రీలలో రచనాసక్తిని పెంపొందించే ఆశయంతో జరిగే ఈ సభలకు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ప్రారంభోత్సవం చేస్తారు. —"ఎడిటర్"

రచన వ్యాపకం హృదయానికి ప్రమోదాన్నిచ్చేది. పంచాన్ని పంచుకుంటేనే అని అందరూ ఒప్పుకున్న విషయమే. ఆడవాళ్లయినా, మగవాళ్ళయినా చక్కగా హృదయగత భావాలను కాగితంమీద పెట్టగలిగితే వారు గౌరవింపబడ్డవారు. అన్ని రంగాలలో వలెనే రచనా వ్యాపకంలోను భారతీయ స్త్రీ అనాదినుంచి తన ప్రతిభ చూపిస్తూనే ఉన్నది. వేదకాలంలో మంత్రద్రష్టలైన ఋషులతో సమానంగా గుర్తింపుకు వర్ధించిన స్త్రీలూ ఉన్నారు. రాజాస్థానాలలో కీర్తిపొంది కళాచర్చలలో పాల్గొని విజయాన్ని పొందిన స్త్రీలూ ఉన్నారు. లలిత కళలలో ఒకటైన కవిత్వం వికాసానికి లలిత లలితమైన స్త్రీ హృదయభావన వల్లనే ఎక్కువ రాణిస్తుంది.

ఈనాడూ వివిధ భారతీయ భాషలలో పెచ్చుకోడగ్గ సారవ్యత కృషిచేస్తున్న మహిళలున్నారు. భాషలు వేరైనా, అంతర్గతంగా ఉన్న ఆదర్శాలు, ఆశయాలు, వీరందరికీ ఒక్కటే. అందరిలోను ప్రతిబింబించే వలువైవులా తన కాంతి విశేషాన్ని ప్రదర్శిస్తున్నది అద్భుతమైన భారతీయ ఆత్మస్వరూపమే అవడంలో విప్రతిపత్తిలేదు. కాని వీరందరూ పరస్పరం స్పష్టమైన అవగాహన కలిగి ఉండడానికి, ఒకరినొకరు తెలుసుకోగలిగి ఉండడానికి, ఒకరినొకరు తెలుసుకుని సహకారంతోని తీసివి సహజీవనంలోని మమతను అనుభవించడానికి వీళ్ళమధ్య భావాలు అడ్డుగోడల వలె ఉన్నాయి కదా! ఒక విధంగా, భారతదేశం బహుభాషా సంపద గలిగి ఉండడంవల్ల అదృష్ట వంతమైన దేశం అని అనుకోవచ్చు. మరొక విధంగా ఈ సంపదే మన భావైక్యానికి ఏక ముఖం కావలసిన ఆదర్శాల పటిమకు అడ్డు వస్తున్నందువల్ల అదృష్ట లోపం కలిగిన దేశమని అనుకోవచ్చు.

ఈ భాషా సమస్యను అధిగమించి భావాన్నత్యాన్ని మాత్రమే అందరు అస్వాదించడం అని ముఖ్యం, అది ఎలా కుదురుతుంది?

ఈ ప్రశ్న అలా ఉంచి పరో కొన్ని ప్రశ్నలున్నాయి, అవి అన్ని రంగాలలో స్త్రీ లెదుర్కొంటున్న ప్రశ్నలవంటివే. రచనా వ్యాపకంలో స్త్రీ చేసిన కృషి ఎంత? తన్మూలంగా అవిడకున్న స్థానమెటువంటిది? పురోభివృద్ధికి ఈ రంగంలో స్త్రీ సమానత్వం పొందగలదా?—ఇవన్నీ జవాబుకు అవసరమైన ప్రశ్నలే. — కాని వీటికి జవాబుకు ఎవరు చెప్పాలి?

స్త్రీ జీవితం కేవలం గృహానికి పరిమితమై, బాహ్య వ్యవహారాలు అవిదనికావట్టగా ఉండిపోవడం బాలాకాలంనుంచి వస్తున్న ఆచారం ఈ ఆచారపు వలయంలోనుంచి తన్నుతాను బయటికి తప్పించుకోవలసిన అవసరాన్ని గూర్చి ఆమె నిశితంగా ఆలోచించడంలేదు ఆమెకు తన గృహమే స్వర్గం. గృహపాలనాధికారంతో గుడివిలివిధంగా ఆమెదే. అంత పెద్ద బాధ్యతముందు ఇతరాలు గమనించ తగ్గవి కావుగదా! ఆర్థికమాంద్యం ఏర్పడి, తాను నిమగ్నమైన గిరిలోనుంచి బయటికి వచ్చాక, ఈ విశ్వం విశాలంగా ఆమెకు కనపడ్డది. ఇందులో ఇంతవరకు తాను పొరబడిన రంగాలెన్నో ఉన్నాయి. సృష్టి అంతా రంగు రంగుల హరివిల్లులా అందంగా ఉంది. తనలో నిద్రాణమైన శక్తి ఉరకలు వేస్తూ ముందుకు దూకుతున్నది. తాను ప్రవేశించలేని రంగం కాని, తన శక్తియుక్తుల్ని ప్రదర్శించలేని రంగంకాని ఏదీలేదనే నమ్మకం ఆమెకు తోచింది. అందుకే ఆమె అన్ని రంగాలలోను ప్రవేశించి రాణించగలుగుతున్నది. అటువంటి వాటిలో ఈ రచనా వ్యాపకం ఒకటి, కాని ప్రతిచోటా విరివిగా స్త్రీలు ముందుకురావడం లేదు. ఇంకా జాగ్రదవస్థలోకికాక నిద్రాణావస్థలోనే ఎక్కువమంది ఉండడంకద దీనికి కారణం? వీళ్ళను మేలు కొలిపివీరాలి? ఎలా మేలుకొల్పడం?. ఇదిమరొక ప్రశ్న.

ఇన్ని ప్రశ్నల సమాహారమూపాటికి ఒక చక్కని సమాధాన ప్రయత్నమే ఈ నెల 25, 26, 27 తేదీలలో జరగబోయే అఖిల భారత రచయిత్రుల సమాఖ్య.

ఆదర్శాలు, ఆశయాలు

1. చక్కని రచనలు చేస్తూ వేర్వేరు ప్రాంతాలలో నివసిస్తున్న స్త్రీలను ఒకచోట చేర్చి పరస్పర పరిచయ ప్రయోజనం కలిగించడం.

2. వారి వారి రచనలలోని వైశిష్ట్యాలను, ఎవుటివాళ్ళకు అర్థమయ్యే తీరున, అందరికీ అర్థమయ్యే విధాన ఒక భాషను వాహికగా తీసికొని, చెప్పుకోగలిగే అవకాశం కల్పించడం.

3. వివిధ భావాలు చూట్లాడుకూ, విభిన్న నాగరికతల మధ్య మనలిన, మన ఆశయాలు, ఆదర్శాలు ఒకటే. మనమంతా భారతీయ మహిళలం! మన రచనలు విరూపించే మూలతత్వం భారతీయ సంస్కృతి సహజమైనదనీ గర్వంగా చెప్పుకో గలిగి అవకాశం అందించడం.

4. రచనా వ్యాపకం చేసే స్త్రీలు ఎదుర్కొనే సమస్య లేమిటో, ఆ సమస్యలకు పరిష్కారమార్గ మేటువంటివో అందరు కూర్చుని జ్ఞానవృద్ధులైన పెద్దల సమక్షంలో చర్చించుకోవడం.

5. ఈ చర్చించుకొన్న చర్చల సారాంశాన్ని కార్యరూపంలో పెట్టడానికి వీలయ్యే పక్షంలో రాబోయే తరాలకు మార్గదర్శకంగా ఉండే విధంగా రచయిత్రుల సమాఖ్య శాశ్వతమైన రూపాన్ని పొందడం.

ఇవన్నీ ఈ రచయిత్రుల సమాఖ్య ఆరంభం కావడానికి వెనుక ఉన్న బలీయమైన కారణాలు. వీటిని గుర్తించి ఈ సమాఖ్యను తన ఆధ్వర్యంలో జరపడానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పూనుకొంటున్నది, ఇలువంటి స్పష్టమైన, సుచింతితమైన ఉద్దేశాలతో జరుపబోయే సభలను, దేశంలో మొట్టమొదటి సారిగా ఆంధ్రప్రదేశ్‌లో జరపబోవడం మనకు గర్వకారణం ఈ కృషిని, ఈ బృహత్కార్యాన్ని తీసికొని చేయూతనిచ్చి, ఆర్థికావసరాలను తీర్చడానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, కేంద్ర సాహిత్య అకాడమి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉదారంగా పూనుకోవడం హర్షంతో చెప్పుకోవలసిన మాట.

ఆహ్వాన సంఘం

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి ఒక ఆహ్వానసంఘం ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రథాన్ని ఒడుదుడుకుల పొంత పోనీకుండా సరళ మార్గంలో నడపడానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పూనుకొంటున్నది, ఇలువంటి స్పష్టమైన, సుచింతితమైన ఉద్దేశాలతో జరుపబోయే సభలను, దేశంలో మొట్టమొదటి సారిగా ఆంధ్రప్రదేశ్‌లో జరపబోవడం మనకు గర్వకారణం ఈ కృషిని, ఈ బృహత్కార్యాన్ని తీసికొని చేయూతనిచ్చి, ఆర్థికావసరాలను తీర్చడానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, కేంద్ర సాహిత్య అకాడమి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉదారంగా పూనుకోవడం హర్షంతో చెప్పుకోవలసిన మాట.

ప్రారంభోత్సవం

ఏప్రిల్ 25 వ తేదీన జరగబోయే ఈ సమాఖ్య ప్రారంభోత్సవాన్ని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ జరపడానికి అంగీకరించారు. అమెవంటి విదుషీమణి ఆశీర్వదించి, ప్రారంభించిన పథకం జయప్రదం కావలసిందే నన్నదే సందేహంలేదు.



టేబిలు క్లాత్‌పై డిజైన్
—సుభాన్‌సింగ్ క్షత్రి, సామర్లకోట

గృహాలంకరణ

"స్త్రీ ఇల్లు చాలా అందంగా వుండండి. ఏ వస్తువు ఎక్కడ, ఎలా అమర్చాలో అన్నీ చూడడానికి ఇంపుగా, రొంపుగా కొట్టొచ్చినట్టు వుండండి" అంటాడు వలువైవుడు చూస్తూ ఆ ఇంటికి వచ్చిన అతిథి.

అలా ఆ అతిథి ఆ ఇంటి అలంకరణను అందాన్ని పొగుడుతూవుంటే ఆ గృహస్తు ఎంతగా సంతోషిస్తాడో! అలా ఆ గృహాన్ని అలంకరించి చూడముచ్చటగా తీర్చిదిద్దిన తన భార్యను ఆ సమయంలో కోలోపల ఎంతగా అభినందిస్తాడో, తన భార్య సంస్కారవంతురాలని, గృహాలంకరణయందు ప్రవీణురాలని మెచ్చుకుంటాడు.

చాలామంది గృహిణులు గృహానికి సంబంధించిన విషయాలను అంతగా పట్టించుకోవడం. తలదాచుకొనేందుకు ఏదో గుడిసెలాంటిది దొరికిందంటూ గృహ పరిశుభ్రతలోను, అలంకరణలోను శ్రద్ధ తీసుకోక ఏ వస్తువును ఎక్కడవుంచాలో, ఎలావుంచాలో తెలియక గృహాన్ని చిందరవందరగా, చూసేందుకు అసహ్యంగా తయారుచేస్తారు.

ఇకపోతే, కొద్దో గొప్పో చదువుకున్న యువతుల వంగతి (అందరూ కాదనుకోండి) చెప్పనవసరమే లేదు! చదువుకున్నామనే అహంభావమో ఏమోగాని ఏ ఇంటి వంటీ తాకైనా తాకదు; తీరా సాహసించి ఎవరైనా మాటవరుసకు అడిగితే "చేతకాదు" అంటారు వయ్యారం ఒలకబోస్తూ, ఒక విధంగాచూస్తే చదువు మగువల మన స్త్రీత్వాన్ని మార్చివేస్తుందేమో!

భారత స్త్రీ సాంప్రదాయం ప్రకారం అనాది నుంచి వివాహం అయిన మగువలు కాపురానికి వచ్చినప్పటి నుంచి గృహ కృత్యాలను నేర్పుగా నిర్వర్తించి వంశ మర్యాదను, కుల గౌరవాన్ని నిలబెట్టి అందరి సానుభూతిని, మన్ననలను పొందడం పరిపాటి. ముఖ్యంగా ఇంటిపనులు నిర్వర్తించి, గృహాన్ని నీటుగా ఎప్పటికప్పుడు పరిశుభ్రపరచి చూడ ముచ్చటగా వుంచడం స్త్రీల కర్తవ్యం. నేటి స్త్రీలు అటువంటి విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించి ఇష్టంవచ్చినట్టుగా ప్రవర్తించి కాలాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.

కొంతమంది నవలలు, డిటెక్టివ్‌లు, కథల పుస్తకాలు, నెక్స్‌బుక్స్ మున్నగువాటిని చదువుటయందే కాలాన్ని గడుపుతారుగాని ఇంటిపనులను స్వయంగా చూడరు. వాటినిని ఎంతచేస్తేఅంటే, అత్యవసరమైన పని యందుకూడా "శాస్త్ర గృహాన్ని అలంకరిద్దాం" అనే భావన వాళ్ళకు కలగనే కలగదు. చాలామంది తీరికసమయాలను ఏదోవిధంగా గడిపేస్తారు అనవసరంగా. మరికొంతమంది పిచ్చాపాటి మాట్లాడుకొంటూ, అసత్య ప్రపంచాలలోకి దిగుతారు.

వివేకంగల మగువలు గృహం చిన్నదైనా దాన్ని చాలా అందంగా అలంకరిస్తారు. అవసరమైన, ముఖ్యమైన వస్తువులను ఎక్కడ వుంచాలో, అవసరమైన వస్తువులను ఎక్కడ ఎలా, ఏ యేస్థానాలలో వుంచాలో చక్కగా అమర్చుతారు.

గృహానికి అందాన్ని, సూచనరోధను, వింత సోయగాన్ని ఇచ్చేవి ముగ్గులు. మగువలు ముగ్గులు వేయడంలో తగు శ్రద్ధాసక్తులు వహించడం ఎంతేని అవసరం. ముగ్గులు అందంగా, చూడముచ్చటగా వేయడంకూడా ఒక కళే! అనేక సభసమయాలలో వాటిని పరిశీలనలో వేసి ఇంటిని తీర్చిదిద్ది "ఎల్లప్పుడూ ఇదేవిధంగా మా ఇల్లు సుఖశాంతులతో కళకళలాడేట్టు వుంటే బాగుండును" అని అనిస్తారు: తద్వారా ఆనందాన్ని పొందుతారు.

ఉత్సాహవంతులయిన కొందరు గృహిణులు ప్రతిరోజు తెల్లవారుఝామునే లేచి వాకిట ముంగిటిని శుభ్రపరచి సుందరంగాని, ముగ్గులనుంచి అనేక విధాల నూతనపద్ధతులలో అందంగావేసి అలంకరిస్తారు. గృహానికి ఇదొక నూతన సోయగాన్ని, వింత శోభను ప్రసాదిస్తుంది. కొంతమంది మగువలకు ఇలావేసి ఇల్లును నీటుగా అందంగా తీర్చిదిద్దడం ఒక హాబీగా స్వతసిద్ధంగా పుట్టుకొస్తుంది.

నివాహాది శుభకార్యాలలో పెళ్ళిపీటలమీద కూడా అందంగా ముగ్గులువేసి వాటిపై వరూవరులను కూర్చోబెడతారు. శ్రీరామనవమి, దీపావళి, సంక్రాంతి మొదలగు పండగలలో కూడా ఆడవారు ముగ్గులు వేయడంలో పోటీపడి వారివారి ప్రతిభను ప్రదర్శిస్తారు.

ధనికులు, పేద, మధ్యతరగతి కుటుంబీకులు వారివారి పరిస్థితులకు అనుగుణంగా వారివారి గృహాల అలంకరణలో తగు శ్రద్ధాసక్తులు తీసుకొనడం అత్యవసరం, పేద, మధ్య తరగతి కుటుంబాల గృహాలంకరణకు ముఖ్యం ముగ్గులే. కనుక పేద మహిళకు పుష్పదాలతోనే సంతృప్తిచెంది ముద్దుగొలిపే ముగ్గులతో గృహాన్నలంకరించి, దాన్ని స్వర్గతుల్యంగా భావించి ఎల్లప్పుడూ పరిశుభ్రంగా వుంచి—తోటి గృహిణులకన్న మిన్న అనిపించుకునేందుకు ప్రతి మగువ ప్రయత్నించాలి. అప్పుడే మహిళాలోకం తన విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించినట్టు కాగలదు.

డాక్టర్
త్రివురనేని
వెంకటేశ్వరరావు
ఎం. బి. బి. ఎస్.

గృహవైద్యం:

కడుపులో పుండ్లు-4

ఇంతవరకు మనము జీర్ణాశయములోని పుండ్లను గురించి, చిన్న ప్రేగులలోని పుండ్లను గురించి తెలిసికొంటిమి. ఇక పెద్ద ప్రేగులలోని పుండ్లను గురించితెలిసికొందము. ఇందు అనేక రకములైన పుండ్లు కలవు. దీనికి కారణము పెద్ద ప్రేగు చాలా పొడుగైనది యగుటయే! అందులో ముఖ్యమైనది క్రిమికము.

క్రిమికము కంది, కమిలి, పుండుపడి వగిలినచో ఎమిండైటిస్ అని అందురు. ఇది చాలా ప్రమాదకరమైన జబ్బులో ఒకటి. దీనిని గురించి అందరు తెలిసికొనవలసినదే!

దీనికి సరియైన కారణము యింకను స్పష్టముగా తెలియుటలేదు. కొన్ని పరిస్థితులలో ఈ క్రిములు దీనిమీద దాడి జరుపుటచే ఈ వ్యాధి సంభవించుచున్నదని శాస్త్రజ్ఞుల అభిప్రాయము. ఈ విషక్రిములు ప్రేగుల నుండి గాని, రక్తమునుండిగాని, దూరము నుండున్న టాన్సిల్స్ నుండిగాని ఈ దాడి జరుగవచ్చును. ఆహార పదార్థములనుండి గాని, ప్రేగులలో నున్న మలిపుడుగువల్ల గాని ఈ వ్యాధి సంభవించవచ్చును. ఈ వ్యాధి 10 సంవత్సరాలు 40 సంవత్సరాల మధ్యలో ఎక్కువగా వచ్చును. నాగరికత ఎక్కువగా నుండి. మాంసకృత్తులు ఎక్కువగా భుజించు వారియందు ఈ వ్యాధి ఎక్కువగా వచ్చుచుండును.

వ్యాధి గ్రస్తమైన క్రిమికమును కత్తిరించి తరువాత పరీక్షించినచో లోన నున్న తప్పు, వైద్యపుపొరచెడిపోయి. ఎర్రగాకంది, కమిలిపోయి లావుగానుండిపుండుపడిపోవును. అదిదూచుటకు భయంకరముగా నుండును. లోపల చీము, నెత్తురు, దుష్ట పదార్థములతో నిండి ఉండును. ఒక్కొక్కప్పుడు చిల్లి పడిపోయివుండును. క్రిమికము సమీపములో నున్న సుషుమ గ్రంథులు పెద్దవి యగును.

లక్షణములు: క్రిమికములోని పుండు శస్త్ర చికిత్సకు సంబంధించిన విషయము, అది గృహ వైద్యమునకు సంబంధించినది కాదు. కాని దాని లక్షణముల

"గ్రామసీమల అభివృద్ధికి బ్యాంకులు తోడ్పడాలి"

బందరులో ఇండియన్ బ్యాంకి శాఖకు ప్రారంభోత్సవంచేస్తూముఖ్యమంత్రిఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) బందరు, ఏప్రిల్ 12—

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బ్యాంకులు తోడ్పడాలని, నష్టం వచ్చినప్పటికీ ఆ ప్రాంతాలలో బ్యాంకుల శాఖలను నెలకొల్పి, రైతాంగానికి ఆర్థిక సదుపాయాలు కల్పించాలని రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నే డిక్కడ ఉద్ఘాటించారు.

డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారి భవనంలో ఇండియన్ బ్యాంకి బందరు శాఖ ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ఈ బ్యాంకి భారతదేశంలో అపారమైన సేవ చేస్తోందని ఆంధ్రావనిలో 27వ శాఖగా తమ ప్రాంతాన్ని బందరు పట్టణంలో నెలకొల్పడం ఆనంద దాయకమైన విషయమని, బ్యాంకుల సంఖ్య పెరిగిన ప్రదేశం ఆర్థికంగా బలపడ డమేగాక పారిశ్రామికంగా అభివృద్ధిచెందుతుం దని ఆయన అన్నారు.

డాక్టర్ పట్టాభి స్థాపించిన ఆంధ్రబ్యాంకు గాక ఇండియన్ బ్యాంకు కూడా బందరులో అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వెల్లడించారు. మన దేశం 75 శాతం పల్లెప్రాంతమని, ఆర్థికంగా ఆ ప్రదేశాలు అభివృద్ధి చెందవలసిన అవసరం ఎంతైనా గలదని. నష్టమైన ప్రతికి పల్లె ప్రాంతాలలో కూడా బ్యాంకులు నెలకొల్పి గ్రామీణ ప్రజలకు ఆర్థిక వసుపాయములు కల్పించాలని, వారి అవసరాలను తీర్చుటలో సహాయపడాలని కోరారు.

బందరు రేవు అభివృద్ధికి చర్యలు

బందరు రేవు అభివృద్ధిని గురించి ప్రస్తావిస్తూ ప్రభుత్వం సత్వర అభివృద్ధి చర్యలు తీసుకుంటున్నదని, వచ్చే సంవత్సరాలలో దాని అభివృద్ధి పూర్తికాగలదని, అభివృద్ధికి కావలసిన పథకాలు పరిశీలించడం జరిగినదని అన్నారు.

ప్రభుత్వ కేంద్ర అనుపత్రి అభివృద్ధికి రెండున్నర లక్షలు కేటాయించామని, అది కూడా ఈసంవత్సరం అభివృద్ధిచెందగలదని చెప్పారు.

మద్రాసు, ఆంధ్ర రాష్ట్రములు విభజింప బడినప్పుడు అన్యోన్యప్రేమతో, పరస్పర సహకారాలతో పాలించబడుతున్నాయని, అవి అన్నివిధముల అభివృద్ధి చెందుతున్నాయని, అందుకు శ్రీ కామరాజు, శ్రీ భక్తవత్సలం అన్నివిధముల అభినందనీయులని అన్నారు.

దేశం త్వరితగతిని అభివృద్ధి చెందడానికి ప్రజలలో భావసామైక్యం అత్యంత అవసరమని ప్రజలు వారి వారి పాత్రలు సక్రమ విధానంలో నిర్వహించాలని బలం గల దేశాలను ఏ శక్తి పెడ చేయలేదని అన్నారు.

బందరు అన్ని విధముల శక్తిని పంతరించుకొని ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా పాటుపడగలదని తాను విశ్వసిస్తున్నానని అన్నారు.

శ్రీ చంగల్వ రాయన్ స్వాగతం

అంతకుముందుబ్యాంకి డైరెక్టరు, పార్లమెంటుసభ్యులుఅయిన శ్రీ టి. చంగల్వరాయన్ మంత్రులకు, ఆహ్వానితులకు స్వాగతం చెబుతూ తమ బ్యాంకు 1907 సంవత్సరం ఆగస్టు 15వ తేదీన స్థాపించబడిందని, భారతదేశంలో 151 బ్రాంచీలనెలకొల్పి అనేకవిధాల సేవచేస్తున్నదని వివరించారు. బందరులో మా బ్యాంకి కార్యాలయం ప్రజలకు సేవచేయడానికేగాని పోటీ చేయడానికి కాదని విజ్ఞప్తి చేశారు. డాక్టరు పట్టాభిగారి జన్మస్థలంలో బ్రహ్మానందరెడ్డి గారి ముఖ్య మంత్రి నాయకత్వమున మా బ్యాంకి అన్నివిధాల అభివృద్ధి చెందుతుందనే ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

ప్రతిపక్ష ఎం. పి. ల టెలిఫోన్‌లపై నిఘా

లోకసభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12— తమ టెలిఫోన్‌లపై నిఘావేసి సంభాషణలను వింటున్నారని ప్రతిపక్ష సభ్యులు నేడు లోకసభలో తిరిగి ఫిర్యాదుచేశారు.

కొంత మంది ప్రతిపక్ష ఎం. పి ల టెలిఫోన్‌లపై నిఘావేసి సంభాషణలను వినమని తనకాలేదు హోం శాఖ ఆదేశించలేదని పార్లమెంటు వ్యవహారాలు, కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా చెప్పారు.

ఒక వ్యక్తికి చెందిన టెలిఫోన్ సంభాషణలను చాటుగా వినమని హోం మంత్రి కనుక ఆదేశిస్తే అలాచేసి తీరవలసి వస్తుందని శ్రీ సిన్హా అన్నారు.

టెలిఫోన్‌ల సంభాషణలు మధ్యలో ఆగిపోవడానికి పరికరంలో ఏదైనా లోపం వుండడమే కారణం అయివుండవచ్చునని ఆయన పేర్కొన్నారు.

మంత్రి సమాధానాలు స్వవచోవ్యాఘాతాలుగా వున్నాయని శ్రీ రామచంద్రరావు బాదే అన్నారు.

శ్రీ ఎస్. ఎన్. ద్వివేది: టెలిఫోన్‌లను చాటుగా వింటున్న వ్యక్తులు జాబితాను మంత్రి సభకు సమర్పిస్తారా ?

మంత్రి : ఒకవేళ అటువంటి జాబితా నా శాఖకు అందినప్పటికి అది రహస్యమైనది కనుక సభకు సమర్పించడం జరగదు.

ఆస్ట్రేలియానుంచి ఇండియాకు గోధుమ సప్లయి

శ్రీ సుబ్రహ్మణ్యం ఆశాభావం

మెల్‌బోర్న్, ఏప్రిల్ 12— కమ్యూనిస్టు చైనాకు ఆస్ట్రేలియా గోధుమను విక్రయిస్తే ఇండియాకు ఎట్టి అభ్యంతరం వుండబోదని మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ చెప్పారు.

ఇండియా ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఇంకా ఇలా అన్నారు :—

"ప్రజలకు తిండి వుండేటట్టు చూడడమే మాకు ప్రధానం, ఆ తర్వాతదేనిద్దాంతం.

"వదకొండు ఏళ్ళలో ఆహారంలో స్వయంసమృద్ధి సాధించడంలో ఇండియాకు ఆస్ట్రేలియా తోడ్పడగలదని ఆశిస్తున్నాను.

ఇండియా ప్రభుత్వం అత్యవసర పరిస్థితులకు ఎదుర్కొనడానికి ఆహారధాన్యాలను విశేషంగా నిల్వచేయడానికి సంకల్పించింది.

ఇందులో భాగంగా పదిలక్షల టన్నుల గోధుమను శాశ్వతంగా నిల్వచేయడానికి ఆస్ట్రేలియా అంగీకరించగలదని భావిస్తున్నాను."

శ్రీ జాన్‌ప్రీమన్

కలకత్తా, ఏప్రిల్ 12— శ్రీ జాన్‌ప్రీమన్ ఏప్రిల్ 13 వ తేదీన విమానంలో ఇక్కడికి వస్తాడు. ఇండియాలో బ్రిటిష్ హైకమిషనర్ పదవిని స్వీకరించిన తర్వాత ఆయన కలకత్తా సందర్శించడం ఇదే ప్రథమం.

ఆయన 14 వ తేదీన దుర్గాపూర్ ఉక్కు ఫ్యాక్టరీని సందర్శిస్తాడు.

కచ్ సరిహద్దులో గుజరాత్ పోలీసుల రక్షణ చర్యలు

కట్టుదిట్టంగా వున్నవని ముఖ్యమంత్రి ప్రకటన

అహమ్మదాబాద్, ఏప్రిల్ 11—కచ్ సరిహద్దులోవున్న గుజరాత్ రిజర్వు పోలీసు దళం తన కర్తవ్యాని సాహసంతోను, కృతనిశ్చయంతోను నిర్వహించినదని గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంతరాయ్‌మెహతా నే డిక్కడ జరిపిన పత్రికా గోష్ఠిలో చెప్పారు.

తాను సరిహద్దు ప్రాంతాలలో ఇటీవల పర్యటించి వచ్చానని, సరిహద్దు గస్తీ పోలీసులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నట్టు గమనించానని ఆయన తెలిపారు

కచ్-సింధ్ సరిహద్దులో ప్రశాంత పరిస్థితి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11— కండార్‌కోట-సింధ్ సరిహద్దులలో నేడు రెండవ రోజు కూడా పరిస్థితి ప్రశాంతంగా వున్నది.

గత శుక్రవారం నాడు పర్దార్ గస్తీ కేంద్రంపై పాకిస్తానీయులు దాడిచేసిన తర్వాత తిరిగి అట్టి సంఘటనలు జరగలేదని రక్షణ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

కేంద్ర హోం మంత్రి శ్రీ జి. ఎల్. నందా నేడు ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రిని కలుసుకొన్నారు. వారు ఇతర విషయాలతో పాటు కచ్ ప్రాంతంలో పరిస్థితిని గురించి కూడా చర్చించినట్టు తెలుస్తున్నది.

గత శుక్రవారం నాడు కచ్ సరిహద్దుపై పాకిస్తాన్ సైనిక దళాలు ఆకస్మిక దాడిజరిపి నప్పుడు తీవ్రమైన క్లిష్ట పరిస్థితులు వున్నప్పటికి గుజరాత్ పోలీసులు ధైర్యంగా ఎదుర్కొన్నట్టు భుజ్ నుంచి నేడిక్కడకు చేరిన సమాచారం తెలుపుతున్నది.

గుజరాత్ పోలీసులు సుమారు 14 గంటలపాటు భీషణ సమరంజరిపి, శత్రు సైనికులను తరిమివేశారు.

ఈ సమరంలో వడగురు అధికారులతో సహా మొత్తం 34 మంది పాక్ సైనికులు మరణించారు. మరణించిన వడగురు అధికారులలో ఒక అధికారి భౌతిక దేహాన్ని సోదాచేయగా, వారు జరపదలచిన విద్రోహ చర్యలను వివరించే కార్యక్రమం గల ముఖ్యమైన పత్రాలు దఖలయినాయి

గుజరాత్ పోలీసులు ఒక శేలికరకం మరణుపాకిని, అమెరికన్ రైఫిల్‌ను, మరొక పిస్టల్‌ను స్వాధీనపరచుకున్నారు.

పాకిస్తాన్ సైనికుల సంఖ్య హెచ్చుగా వున్నందున గుజరాత్ పోలీసులు అతికష్టం మీద ప్రతిఘటించవలసివచ్చింది. అయినప్పటికి వారు ధైర్యసాహసాలతో పోరాడి సరిహద్దులను రక్షించారు

"అధికార భాషా చట్టం సవరణకు కేంద్రం చర్యలను గైకొన్నది"

—మద్రాసులో శ్రీ కామరాజ్ వెల్లడి

మద్రాసు, ఏప్రిల్ 12—

సహ అధికారభాషగా ఇంగ్లీషు కొనసాగింపువిషయమై స్వర్గీయ నెహ్రూ ఇచ్చిన హామీలను శాసనబద్ధం చేసేనిమిత్తం అధికార భాషాచట్టాన్ని సవరించడానికి కేంద్రం చర్యలను గైకొన్నదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నే డిక్కడ చెప్పారు.

న్యూఢిల్లీ నుంచి నేటి ఉదయం శ్రీ కామరాజ్, ఇక్కడకు వచ్చారు. ఈ శాసనాన్ని ఏ రూపంలో చేయాలా అన్న అంశంపై పరిశీలించడానికి నియమితమైన మంత్రివర్గ ఉపసంఘం తన పనిని పూర్తిచేసింది. శాసన నివరాలను రూపొందిస్తున్నారు.

అఖిల భారత సర్వీసులలో చేరే నిమిత్తం అర్హతను సంపాదించడానికి కాంపిటిటివ్ ఎగ్జామినేషన్సుకు హాజరయే అభ్యర్థులకు పరీక్ష సత్రాలను ప్రాంతీయ భాష, హిందీ, ఇంగ్లీషులలో వారిష్టం వచ్చిన భాషలో వ్రాయడానికి అనుమతించాలని తాను వ్యక్తిగతంగా అభిప్రాయపడుతున్నట్టు శ్రీ కామరాజ్ చెప్పారు. ఇది చాలా అభిలషణీయమైన ఏర్పాటని, భాషాసమస్యపై భవిష్యత్తులో ఇక ఎట్టి వివాదం జరగడానికి ఇట్టి ఏర్పాటు అవకాశం కల్పించదనని ఆయన వివరించారు.

కాంగ్రెస్ కార్యవర్గం సమావేశంలో పాల్గొనే నిమిత్తం 19వ తేదీన శ్రీ కామరాజ్ తిరిగి ఢిల్లీ వెడతారు.

ఈ నెలాఖరులో ఢిల్లీనుంచి తిరిగివచ్చిన తర్వాత తమిళనాడులో 20 నుంచి 25 రోజుల పాటు ఆయన పర్యటిస్తారు.

స్టేట్ కోపరేటివ్ బ్యాంకి అధ్యక్షునిగా శ్రీ సీలం సిద్దారెడ్డి ఎన్నిక

హైదరాబాద్, ఏప్రిల్ 12—ఆంధ్రప్రదేశ్ స్టేట్, కోపరేటివ్ బ్యాంకి అధ్యక్షులుగా పి. సి. సి. కార్యదర్శి శ్రీ సీలం సిద్దారెడ్డి నేడు ఎన్నికైనారు.

సర్జూ నదిపై వంతెన కూలగా అయిదుగురి మృతి

అయోధ్య సమీపంలో సంఘటన

లక్నో, ఏప్రిల్ 11 — హైదరాబాద్ జిల్లాలో అయోధ్య పట్టణానికి సమీపంలో వున్న సర్జూనదిలో నిన్న సుమారు 70 మంది యాత్రికులు మునిగి పోయినట్టు నే డిక్కడ అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

శ్రీరామనవమి పండుగ సందర్భంలో స్నానం చేయడానికి యాత్రికులు వచ్చారని, వీరు దాటుతున్న బ్రిడ్జి విరిగిపోగా పైప్రమాదం సంభవించినదని పై వార్తలు తెలుపుతున్నవి.

పీసాల మంజూరుపై ఇండో-పాక్ ఒప్పందం

తూర్పు పాకిస్తాన్, పశ్చిమ బెంగాల్ ప్రధాన కార్యదర్శుల సమావేశ ఫలితంగా

కలకత్తా, ఏప్రిల్ 11—

ఇండియా, పాకిస్తాన్‌ల పౌరులు, అధికారులు తమతమ లంకలకు రాకపోకలు జరుపడానికి ప్రయాణసౌకర్యాలు కలిగించే విషయమై పశ్చిమ బెంగాల్, తూర్పుపాకిస్తాన్‌ల ప్రధాన కార్యదర్శుల మధ్య ఒప్పందం కుదిరినట్టు సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

ఢాకాలో గత రెండు రోజులుగా జరిగిన చర్చలు నిన్న సమాప్తమైనవి.

పరిఅయిన పాస్ పోర్టుపై "ఏ" తరగతికి చెందిన వీసాలను పౌరులకు, అధికారులకు జారీచేయాలని ఈ సమావేశంలో నిశ్చయించారు. "ఏ" తరగతికి చెందిన వీసాలవల్ల లంకల నుంచి సరిగడ్డకు ఎన్ని సార్లయినా ప్రయాణం చేయవచ్చును. అయితే ఈ రాకపోకలు చెక్‌పోస్టుల మీదుగానే జరగవలసి వున్నది.

ఈ ఒప్పందం 1965 మే ఒకటవ తేదీ నుంచి అమలులోకి రాగలదని సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

కూచ్ బిహార్ (పశ్చిమబెంగాల్) డిప్యూటీ కమిషనర్ రంగపూర్ (తూర్పు పాకిస్తాన్) డిప్యూటీ కమిషనర్‌ల తాత్కాలిక ఒప్పందంలోని అంశాలను వివరంగా రూపొందించే నిమిత్తం ఈ నెల 17 వ తేదీన తిన్‌బిఘా (ఇండియా) లో సమావేశంలో జరపాలని ఈ సమావేశంలో నిశ్చయించారు.

దహగ్రాం నివాసులు నదిగడ్డ నుంచి రాకపోకలు జరపడానికి ఏప్రిల్ 12, 13 తేదీలనుంచి ప్రయాణసౌకర్యాలు కలిగించాలని నిశ్చయించారు.

రెండు దేశాలకు చెందిన అధికారులు పాస్ పోర్టులు, రాసుపోను ప్రయాణ వీసాలు కలిగి వుండాలని అంగీకరించబడింది.

కూచ్ బిహార్ నుంచి రంగపూర్ వరకు, కూచ్ బిహార్-జాల్పాయిగురి-దినాజ్‌పూర్ సరిహద్దు పొడవూ ఉభయ పక్షాలకు చెందిన సైనికదళాలు అగ్రశ్రేణి ప్రాంతాల నుంచి సరిహద్దు గస్తీ కేంద్రాలకు ఉపసంహరించుకొనాలని ఈ సమావేశంలో అంగీకరించారు.

ఈ ఒప్పందం ఏవిధంగా అమలుజరపబడుతున్నదో తెలుసుకునే నిమిత్తం, ఒప్పందాన్ని ప్రతిమాసం మాసాల కొకసారి పునః పరిశీలించాలని ఉభయ పక్షాల ప్రతినిధులు నిశ్చయించారు.

ఉత్తర వియత్నాంలో ప్రశాంత పరిస్థితి

ఆదివారం నాడు విమానదాడులు జరగలేదని ప్రకటన

సైగాన్, ఏప్రిల్ 11— ఉత్తరవియత్నాంపై నేడు అమెరికన్ దక్షిణ వియత్నాం విమానదాడులు జరగలేదు.

ఇవాళ పగలు ఎట్టి విమానదాడులు జరగలేదని అమెరికన్ అధికారవర్గాలవారు చెప్పారు.

అయితే దక్షిణ వియత్నాంలో వియట్‌కాంగ్ గెరిల్లాలపై దాడులు మాత్రం కొనసాగినవి.

20 మంది గెరిల్లాల వధ

మధ్య వియత్నాంలో దావ్ మెధువాన్‌కు దక్షిణంగా ఒకచోట జరిగిన సంఘర్షణలో 20 మంది వియట్‌కాంగ్ గెరిల్లాలు 14 మంది ప్రభుత్వ సైనికులు మరణించారు.

దాదాపు 20 స్కైరెయిడర్ విమానాలు ఎన్‌కౌంటర్ బాంగ్ పొంగల మధ్య పెక్కు బాంబులు వేసినవి. ఇది ఇలా వుండగా కొన్ని మాసాల క్రితం భీషణపోరాటం జరిగినలావో లోయవైపుకు దక్షిణ వియత్నాంపై దాడాదళం సైనికులు పురోగమిస్తున్నట్టు తెలుస్తున్నది.

వియట్‌కాంగ్ దళాల "శాంతి శిబిరాన్ని" ఎట్టి ప్రతిఘటన లేకుండా తమ పాయుధదళాలు స్వాధీనం చేసుకొన్నట్టు అమెరికన్ వర్గాల వారు చెప్పారు.

విషాహారం తిన్నారన్న అనుమానంపై చికిత్సకుఅయిదుగురు స్త్రీలతోసహా వదకొండు మందిని జిల్లా అస్పత్రిలో 11వ తేదీన చేర్చినట్టు త్రిచూర్ వార్త.

రష్యా పర్యటన పట్ల అయూబ్ సంతృప్తి

లాహోర్ విమానాశ్రయంలో ప్రకటన

కరాచీ, ఏప్రిల్ 11— అన్ని దేశాలతోను మైత్రిని నెరపాలన్న పాకిస్తాన్ విధానాన్ని అన్ని పక్షాలవారు బలపరుస్తున్నారని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నేడు లాహోర్‌లో చెప్పారు.

సోవియెట్ యూనియన్‌లో ఎనిమిది రోజుల పర్యటన ముగించుకుని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్, ఆయన బృందం తాష్కెంట్ నుంచి నేడిక్కడకు వచ్చారు.

ఆయనకు పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్ మాలిక్ అమర్‌ఖాన్‌తో పాటు వేలాది ప్రజలు విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ తన సోవియెట్ పర్యటన వల్ల సంతృప్తి వెలిబుచ్చారు.

తన రెండు పొరుగు దేశాలైన చైనా, సోవియెట్ యూనియన్‌పర్యటన పూర్తిఅయినదని, తమకు సన్నిహిత స్నేహ సంబంధాలకల అమెరికాలో పర్యటించాలని కుతూహలపడుతున్నానని ఆయన అన్నారు.

తన సోవియెట్ పర్యటనవల్ల వెంటనే గొప్ప ఫలితాలు చేకూరగలవనడం అవాస్తవికం కాగలదని, అయితే ఆ దేశంతో తమ సంబంధాలు క్రమక్రమేణా అభివృద్ధికాగలవని ఆయన అన్నారు.

మలేసియా వివాదం

ఆఫ్రో-ఆసియన్ రాజ్యాల మధ్యవర్తిత్వానికి ప్రధాని టుంకు సమ్మతి

కౌలాలంపూర్, ఏప్రిల్ 11— మలేసియా ప్రధాని టుంకు అబ్దుల్‌రహ్మాన్ నేడు రేడియో ద్వారా ఇండొనీసియా ప్రజలకు ఒక విజ్ఞప్తి చేస్తూ, మలేసియా వివాదంలో ఆఫ్రో-ఆసియన్ దేశాల మధ్యవర్తిత్వానికి అంగీకరించడానికితమ దేశం సిద్ధంగా వున్నదని పేర్కొన్నారు.

"వాయిస్ ఆఫ్ మలేసియా" ద్వారా చేసిన విజ్ఞప్తిలో ఆయన ఇలా పేర్కొన్నారు:

"ఒకే సంస్కృతి, ఒకేమతం గల మన రెండు దేశాలు కలసి పని చేయాలిగాని పరస్పరం పోరాడుకొనరాదు. ముస్లింలుగాని మనము మన మతం వల్ల మనకుగల విశ్వాసం దృష్ట్యా పరస్పరం పోరాడుకొనరాదు."

మలేసియా వల్ల ఇండొనీసియా ప్రతిపాదన విధానాన్ని ఆయన విమర్శిస్తూ తమ సిద్ధాంతాలను వ్యతిరేకిస్తున్న కారణంగా మలేసియాను, మలేసియా ప్రజలను అణచివేయడానికి ప్రెసిడెంట్ సుకర్నో కమ్యూనిస్టులు ఉపయోగించుకొంటున్నారని ఆయన విమర్శించారు.

మద్రాసు అసెంబ్లీ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి విజయం

మద్రాసు, ఏప్రిల్ 11— మద్రాసు అసెంబ్లీకి ధర్మపురి నియోజకవర్గం నుంచి జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ డి. ఎన్. వడివేలు గౌండర్ గెలుపొందినట్టు తమిళనాడు కాంగ్రెస్ కమిటి తెలియజేసింది.

శ్రీ వడివేలు గౌండర్ ద్రవిడ మున్నేత్ర కజగం అభ్యర్థి శ్రీ సుబ్రమణ్య గౌండర్‌ను సదకొండువేల ఓట్ల తేడాతో ఓడించారు.

నిన్న జరిగిన ఈ ఉపఎన్నికలో మొత్తం నలుగురు అభ్యర్థులు పోటీచేశారు.

హైదరాబాద్‌లో సెంట్రల్ స్టోర్సు

ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని శ్రీ తోటరామస్వామి వెల్లడి

తిరుపతి, ఏప్రిల్ 11—అన్ని అవసరవస్తువులను సేకరించి, శుద్ధిచేసి, వాటిని అన్ని పట్టణాలు, స్థానిక వినియోగదార్ల స్టోర్సులకు సప్లయి చేయడానికి హైదరాబాద్‌లో సెంట్రల్ స్టోర్సును నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని సహకారశాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి మొన్న ఇక్కడ తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వంవారి రెండుకోట్ల రూపాయల కాంట్రిబ్యూషన్‌తోను, రాష్ట్ర ప్రభుత్వంవారి ఒక కోటి రూపాయలతోను ఈ స్టోర్సు స్థిరమయిన లాభధరలను నెలకొల్పగలదు.

ఈ కార్యక్రమానికి "స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా" వారి నుంచి మరొక 15 కోట్ల రూపాయలు తాము ఆశిస్తున్నామని ఆయన చెప్పారు.

వివిధ వినియోగదారుల సహకారసంఘాల సంఘం పర్యటన సందర్భంగా మంత్రి వివిధ వినియోగ దారుల సమక్షంలో ప్రసంగించారు ఈ సంఘానికి మంత్రి చైర్మన్.

పామీర్ పీఠభూమిలో స్వల్ప భూకంపం

బొంబాయి, ఏప్రిల్ 11— బొంబాయికి సుమారు 2150 కిలోమీటర్ల దూరంలోపామీర్ పీఠభూమిలో గత రాత్రి భారత కాలమానం ప్రకారం 7.46 గంటలకు స్వల్పంగా భూకంపం సంభవించినట్టు ఇక్కడి కొలాబా అబ్జర్వేటరీ రికార్డుచేసింది.

కుటుంబ నియంత్రణకు ప్రజల సుముఖత

కేంద్రప్రభుత్వ నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12—

జాతీయ కుటుంబ నియంత్రణా పథకం తాలూకు కొన్ని మార్గాల పట్లగల వ్యతిరేకత తగ్గుతున్నదని, పథకాన్ని దేశం అంతటా విరివిగా ఆచరిస్తున్నారని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖవారి 1964వ సంవత్సరపు వార్షిక నివేదిక తనుసరించి తెలుస్తున్నది.

బొంబాయి నగరం, గాంధీగ్రామం వంటి ఎన్నికచేసిన ప్రాంతాలలో జననాల సంఖ్యలో తగ్గుదల గోచరిస్తుంది

మహారాష్ట్రలోని, కొన్ని జిల్లాలలో "స్టెరిలైజేషన్" పథకం ప్రజాదరణగా పరిణమించిందని నివేదిక తెలుపుతున్నది.

దేశంలోని వివిధ ప్రాంతాలలో 150 స్టెరిలైజేషన్ యూనిట్లు పనిచేస్తున్నాయి. 1964 అక్టోబరు నివరకు దేశంలో 19,084 కుటుంబ నియంత్రణ పథకం కేంద్రాలు ఉన్నాయి. దేశం అంతటా తక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాలని సంకల్పించారు. ఇప్పుడు మన దేశంలో 81 వైద్య కళాశాలలు ఉన్నాయి. ప్రస్తుత ప్రణాళిక పూర్తి అయేసరికి 84 ఉండగలవని భావిస్తున్నారు.

తృతీయ పంచవర్ష ప్రణాళికలో ఇంతవరకు పోస్టుగ్రాడ్యుయేట్ చదువు కోసం ఏర్పాటు చేసిన 23 శాఖలు కాక పుదుచ్చేరి, బొంబాయి, హైదరాబాద్, చండీగఢ్‌లలో ఒక్కొక్క పోస్టుగ్రాడ్యుయేట్ సంస్థ నెలకొల్పాలని సంకల్పించారు.

రాష్ట్ర ఎన్. జి. ఓ. ల కరువుభత్యం సమస్య

జూన్ 1 వ తేదీ నుంచి ఆందోళన జరపాలని కార్యవర్గం నిర్ణయం

రాజమండ్రి, ఏప్రిల్ 11— రాష్ట్ర ఎన్. జి. ఓ. ల కార్యవర్గం విస్తృత రాత్రి ఇక్కడ సమావేశమై మద్రాసు, హైదరాబాద్ రాష్ట్రాలలోని ఉద్యోగుల కరువుభత్యంతో సమానంగా తమకు కూడా ఇవ్వాలన్న కోర్కెను సాధించడానికి జూన్ 1వ తేదీ నుంచి ఆందోళన జరపాలని నిర్ణయించారు.

పొరుగురాష్ట్రాల ఉద్యోగులతో సమానంగా తమ కరువుభత్యంకూడా పెంచే విషయమై ఆందోళనను గురించి ఇతర పక్షాలతో చర్చించాలనికూడా వారు నిర్ణయించారు.

దీక్ష సత్యలేఖన సంఘానికి తమ సాధక బాధకాలను తెలియజేస్తూ ఒక మెమొరాండం సమర్పించడానికి అవసరమైన సమావేశాన్ని నేకరించే నిమిత్తం ముగ్గురు సభ్యులతో ఒక సంఘాన్ని నియమించాడు.

రాష్ట్ర ఎన్. జి. ఓ. ల సంఘాధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు అధ్యక్షతలో జరిగిన ఈ సమావేశానికి 47 మంది సభ్యులు హాజరైనారు.

"చేనేత పరిశ్రమను ప్రోత్సహించాలి"

రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు విజ్ఞప్తి

విజయవాడలో చేనేత సప్తాహం ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, ఏప్రిల్ 11—

రెండు కోట్ల మందికి జీవనాధారమైన చేనేత పరిశ్రమను ప్రజలు ప్రోత్సహించి చేయూతనివ్వాలని, సంఘంలో విభిన్నవర్గాల అభ్యున్నతి దేశాభివృద్ధికి చిహ్నమని, ఈ విధమైన దృక్పథాన్ని అలవరచుకోవాలని రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు నే డిక్కడ అభ్యర్థించారు.

పడకొండవ చేనేత వస్త్రోత్సవానికి నేటి సాయంత్రం ఇక్కడ జరిగిన ప్రారంభోత్సవ సభలో మంత్రి శ్రీ అప్పారావు ప్రసంగిస్తూ, గాంధీజీ చేతి పరిశ్రమలను ప్రోత్సహించాలని పదే పదే పిలుపునిచ్చేవారని అన్నారు.

ఎంతో అభివృద్ధి పొందిన దేశాలు సయితం నేడు ఇండియా నుంచి చేనేత వస్త్రాలను కొనుగోలు చేస్తున్నవని ఆయన అన్నారు.

ఆంధ్ర చేనేత సహకార సంఘం అధ్యక్షులు రావూరి జగన్నాథరావు స్వాగతం చెబుతూ, మూడవ పంచవర్ష ప్రణాళికలో కేటాయించిన వస్త్రోత్పత్తిని పూర్తిగా సాధించడం జరిగిందని అన్నారు.

ప్రణాళికా కేటాయింపు మొత్తాన్ని పూర్తిగా ప్రభుత్వం వ్యయపరచాలని ఆయన ఈ సందర్భంలో విజ్ఞప్తి చేశారు. కనీసం ప్రణాళికా ఆఖరు సంవత్సరంలోనైనా అధిక మొత్తాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

నాల్గవ ప్రణాళికలో రాష్ట్రంలో చేనేత రంగానికి 15 కోట్ల రూపాయలు కేటాయించాలని అధ్యయన బృందం సిఫారసు చేసిందని. 300 కోట్ల గజాల వస్త్రోత్పత్తి సాధించాలన్న లక్ష్యాన్ని వచ్చే ప్రణాళికలో నిర్దేశించాలని, అదే విధంగా అడు పహకార సూత్రాల మిల్లులు ఉత్పత్తి ప్రారంభించడానికి ఒక్కొక్క మిల్లుకు 60 లక్షలు అవసరమని, అందుచేత అధ్యయన బృందం సిఫారసుల మేరకు మొత్తాన్ని కేటాయించాలని ఆయన కోరారు.

చేనేత బోర్డును ఏర్పాటు చేయాలనిఆయన సూచించారు.

పవర్ మగ్గాలను చేనేత రంగంలో ప్రవేశపెట్టడం హానికరమని ఆయన పొద్దుపోయిందాకా సమావేశమందలి సభ్యులు శ్రీ అక్కల కోటయ్య ప్రసంగిస్తూ చేనేత రంగం ముఖ్యమైన "మూలధనం" వంటిదని. ఈ నాడు చేనేత వస్త్రాలను అమెరికా, పశ్చిమ ఆఫ్రికా తూర్పు ఆసియా దేశాలకు ఎగుమతి చేస్తున్నామని ఆయన అన్నారు.

అణాశక్తియుగంలో కూడా చేనేత జరుగుతున్నదని. అంగబలం వినియోగించి, గృహపరిశ్రమగా నూలు ఉత్పత్తిని రూపొందించవచ్చునని, శ్రీమతి 50, 60 రూపాయల సమపార్జించ వచ్చునని, అన్పించాలి ప్రతి యింటా రాట్నం ఉండుచుని అన్నారు.

శ్రీ కానిన ఇనవరాజు చేనేత సప్తాహానికి ప్రారంభోత్సవం చేశారు. పవర్ మగ్గాలవల్ల చేనేత పరిశ్రమకు ప్రమాదం సంభవించగలదని, ఒక్కొక్క పవర్ మగ్గంవలన కనీసం 20 కుటుంబాలు నిర్వాసితులు కాగలదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో కూడా పవర్ మగ్గాలను ప్రవేశపెట్టాలని ఆర్థిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి చేసిన ప్రకటన వల్ల చేనేత కార్మికుల నాయకులు విచారం వ్యక్తపరచారు. అధ్యక్షులు శ్రీ టి. రామకృష్ణ ప్రసంగం విదవకుమారి రత్నపాన భరతనాట్యం జరిగింది.

జంఖానా క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో 40 స్టాల్స్ వరకు వున్నాయి. ప్రదర్శన 18వ తేదీ వరకు వుంటుంది.

బందరు సమీపంలో బస్సు బోల్తా

ఇద్దరికి తీవ్రగాయాలు

బందరు, ఏప్రిల్ 11— బందరు రిపోర్టు సంపాదించిన ఆర్. టి. సి బస్సు గుడివాడ నుంచి బందుమిల్లి మీదుగా వస్తూ వింగరాయపాలెం వంతెన మీద గత రాత్రి బోల్తాపడింది

వంతెన ఎగువలో శ్రీమతి పిన్నపనేని వెంకట సీతామహాలక్ష్మమ్మ (80) బస్సుకు అడ్డువచ్చి గాయపడి తప్పుకొనడంలో అటు యిటు తిరగడంవల్ల డ్రైవరు అదుపు రక్షించడానికి చేసిన ప్రయత్నంలో హఠాత్తుగా బ్

వార్షికోత్సవ వార్తలు

నూతన భవన నిర్మాణానికి పెద్ద కన్నలి
ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాళహస్తి, ఏప్రిల్ 12—కాళహస్తి తాలూకా పెద్దకన్నలి ఉన్నతపాఠశాల చతుర్థ వార్షికోత్సవం కానవట్యుణు శ్రీ ఆర్. నాదమునిరెడ్డి అధ్యక్షతన మొన్న జరిగింది. ప్రధానోపాధ్యాయుణు శ్రీ రామచంద్రరావు వార్షిక నివేదిక సమర్పించారు. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ వరసింహారావు, మున్సిపల్ చైర్మన్ శ్రీ మాధవరావు, కాళహస్తి పాఠశాల బాలల తల్లిదండ్రుల సంఘాధ్యక్షుణు డాక్టర్ ఏ. వెంకట్రామయ్య, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కె. సూర్యనారాయణరావు ప్రత్యేకాహ్వానితులుగా పాల్గొన్నారు.

సభలో వక్తల ప్రసంగాల అనంతరం భవనకమిటీ అధ్యక్షుణు, సమితి అధ్యక్షుణు శ్రీ కన్నలి చిన రామిరెడ్డి అతిథులకు అభివందనం చేస్తూ, ఈ గ్రామస్తులు, చుట్టుప్రక్కల రైతులు పూర్తి సహాయం చేసి పాఠశాల నూతన భవనాల నిర్మాణం వచ్చే వార్షికోత్సవం లోపల పూర్తి చేయవలెనని విజ్ఞప్తి చేశాడు.

అట పాటలలో గెలుపొందిన బాల బాలికలకు డాక్టర్ కుమారి సావిత్రీదేవి బహుమతులు పంచారు.

నరేంద్రపురం

అంబాజీపేట, ఏప్రిల్ 12—నరేంద్రపురంలో శ్రీ సుబ్రహ్మణ్య పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం ఇటీవల ఇయ్యప్రదంగా జరిగింది. డాక్టర్ వై. అయ్యపరాజు ఉదయం జాతీయ పతాకావిష్కరణ గావించారు. మధ్యాహ్నం జరిగిన బహిరంగ సభకు శ్రీ వారణాసి రామబ్రహ్మం అధ్యక్షత వహించారు. ఆహ్వానితులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుణు శ్రీ తమిడి సుబ్బారావు స్వాగతం చెప్పారు. సర్వశ్రీ శ్రీపాద సోమేశ్వరశాస్త్రి, కంచినాథ, వెంకటరత్నదీక్షితులు, పీర్ఖాన అన్నాజీశర్మ ప్రసంగించారు.

కొత్తపల్లి

పిఠాపురం, ఏప్రిల్ 12—ఉప్పాడ-కొత్తపల్లి హైస్కూల్ వార్షికోత్సవం శ్రీ ఎ. సోమసుందరం అధ్యక్షతన ఇటీవల కొత్తపల్లిలో జరిగింది. ప్రధానోపాధ్యాయుణు శ్రీ ఎం. రామవరసింహమూర్తి పాఠశాల వార్షిక నివేదికను చదివారు. పాఠశాల అభివృద్ధిని గురించి శ్రీయుతులు ఎం.రామశంకరరావు, ఏ. వెంకటేశ్వరరావు, ఎన్.రామారావు, కేశవరావు పాఠశాల పత్రికను ఆవిష్కరించారు. శ్రీ గురుజాడ అప్పారావు పాఠశాల పత్రికను ఆవిష్కరించారు.

బి. సి. వన్ హళ్ళి

హిందూపురం, ఏప్రిల్ 12— ఇక్కడకు మూడు మైళ్ళలోగల బి.సి.వన్ హళ్ళిలో ఇటీవల జరిగిన వరిష్ఠ ఉన్నత పాఠశాల ప్రథమ వార్షికోత్సవ సభకు జిల్లా పరిషద్వర్యులు శ్రీ కోటమెల రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుణు శ్రీ బి. నారాయణరావు అతిథులకు స్వాగతం చెప్పారు. సభలో జిల్లా విద్యాధికారి శ్రీ ఎం. ఎల్. నరసింహం, శ్రీ కల్లూరు సుబ్బారావు, శ్రీ నందా నారాయణస్వామి మాట్లాడారు. శ్రీ కుంటిమద్ది శేషయ్యశర్మ సాహిత్యోపన్యాసం గావించారు.

వివిధ ఆటల పోటీలలో గెలిచిన విద్యార్థులకు సూపర్ స్పిన్నింగ్ మిల్స్ మేనేజింగ్ ఏజెంట్ శ్రీ ఎల్.జి.బాలకృష్ణన్ బహుమతులు పంచారు.

గుడివాడ

గుడివాడ ఏప్రిల్ 12—శ్రీ అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య మునిసిపల్ హైస్కూల్ ప్రథమ వార్షికోత్సవం ఇటీవల సహకార సంఘాల రిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ ఏ. సూర్యనారాయణ అధ్యక్షతన జరుపబడింది. ఉదయం పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుణు డాక్టర్ ఏ. ఎల్. నరసింహారావు బాల బాలికలకు మిఠాయి పంచిపెట్టారు. సాయంత్రం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుణు శ్రీ కటారి సత్యనారాయణరావు జాతీయపతాకావిష్కరణం గావించారు. అనంతరం క్రీడి. పెంటరావుచే ఏర్పాటు చేయబడిన "చిత్రకళా ప్రదర్శన"ను తూర్పు కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఏ. వెంకయ్య ప్రారంభోత్సవం జరిపారు. మునిసిపల్ వైస్ చైర్మన్ అధికారి ఎన్. రంగారావు పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించబడిన బహిరంగ రంగస్థలికి ప్రారంభోత్సవం జరిపారు. ప్రధానోపాధ్యాయుణు శ్రీ ఏ. అనంతకృష్ణ వార్షిక నివేదిక సమర్పించారు.

సభలో రిటైర్డ్ కమిషనర్ శ్రీ ఎన్. రామమూర్తి నాయుడు, మాజీ చైర్మన్ శ్రీ కోగంటి రాజబాబయ్య, శ్రీ ఎన్. నారాయణరావు ప్రభృతులుకూడా ఉపన్యసించారు. ఆంధ్ర హోమియో కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. కుటుంబరావు వివిధ పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం గావించారు. ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీ ఏ. ఆశీర్వాదం వందన సమర్పణతో సభ ముగిసింది. అనంతరం బాల బాలికలచే సాంస్కృతిక ప్రదర్శనలు జరుపబడినవి.

పిఠాపురం బాలికోన్నత పాఠశాల వార్షికోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పిఠాపురం, ఏప్రిల్ 12— ఇటీవల స్థానిక బాలికోన్నత పాఠశాల వార్షికోత్సవాల సందర్భంలో "ఓపెన్ యిర్ థియేటర్"లో జరిగిన కార్యక్రమానికి కాకినాడ ఆంధ్ర పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ కర్మ అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ఎ. భద్రకాళి నివేదిక సమర్పించారు. కానన వట్యుణు శ్రీ రావు భావన్న ఉపన్యసించారు.

తల్లిదండ్రుల తరపున స్థానిక మగర్ ఫ్యాక్టరీ వర్క్స్ మేనేజర్ శ్రీ ఓరుగంటి బాబీనీడు, శ్రీ ఎం. భావనారి సభలో ఉపన్యసించారు. శ్రీమతి డి. వి. జి. రామారావు బహుమతులు పంచిపెట్టారు.

ఆదోని

ఆదోని, ఏప్రిల్ 12— ఆదోనిలో మిలిటరీ ప్రభుత్వ ఉన్నత బాలికా పాఠశాల వార్షికోత్సవం ఇటీవల జరిగింది. సభకు ఆదోని పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ టి. దిలీప్ అంబాజీరావు అధ్యక్షత వహించారు. శ్రీమతి ఎన్. వి. ఐ అయ్యర్ బాలికలకు బహుమతులు ఇచ్చారు. ప్రధానోపాధ్యాయిని కుమారి ఐ. వి. యశోదాదేవి అతిథులను ఆహ్వానించి వార్షిక నివేదిక చదివారు.

కొణకంచి

కొణకంచి, ఏప్రిల్ 12— శ్రీ సలిపోతు రామనాథంపరిషత్ ఉన్నతపాఠశాల 16వవార్షికోత్సవం ఇటీవల జరుపబడింది. ఉత్సవప్రారంభంలో భూరివిరాళ మొసంగిన శ్రీ సలిపోతు రామనాథంచే పతాకోత్సవం జరుపబడింది. సాయంత్రం సహకార వరవతి సంఘాధ్యక్షుణు శ్రీ కాకమాను రామకోటేశ్వరరావు కళావేదికకు ప్రారంభోత్సవం చేశారు.

బహిరంగ సభకు అధ్యక్షత వహించిన శ్రీ బుచ్చిరాజు "తెలుగు వెలుగు" అనే పాఠశాల పత్రికను ఆవిష్కరించారు. బందిపాలెం సర్పంచ్ శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠి ప్రసంగించారు. డాక్టర్ కోనేరు మధుసూదనరావు బహుమతి ప్రదానం గావించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుణు శ్రీ బి. హెచ్. కృష్ణమూర్తి వార్షిక నివేదిక సమర్పించారు. హైస్కూల్ కమిటీ సెక్రటరీ శ్రీ కొణకంచి వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

భీమవరంలో సంస్కృత ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

భీమవరం, ఏప్రిల్ 12— స్థానిక సంస్కృత ప్రచారకసమితి ఆధ్వర్యాన నడుపబడుతున్న పాలూరి గంగమ్మ, రామమూర్తి, ఓరియంటల్ సంస్కృత హైస్కూల్ అరవ వార్షికోత్సవం, పేరెంట్స్‌డే ఇటీవల శ్రీ విమ్మల వంగయ్యనాయుడు అధ్యక్షతన వైభవంగా జరుపబడినవి. ప్రారంభంలో వేదపండితులు తత్సంబంధ పరిచిన సదస్సు సమితి కార్యదర్శి శ్రీ పాలూరి రామమూర్తి స్వాగతం చెప్పారు.

అధ్యక్షుణు తమ తొలివచనములలో ఈ సమితి స్థాపనకు కారకులైన శ్రీ వండూరి శేషారావుకు జోహార్లు సమర్పించి, హైస్కూలుకు భూరి విరాళం ఇచ్చిన శ్రీమతి పాలూరి గంగమ్మను అభినందించారు. శ్రీ తాడిమళ్ళ జగన్నాథస్వామి ప్రారంభోపన్యాసం ఒసగారు. ప్రధానోపాధ్యాయుణు శ్రీ కె. సూర్యనారాయణ వార్షిక నివేదిక సమర్పించారు. డాక్టర్ పాలకోడేటి సత్యనారాయణ శర్మ శ్రీ భూపతిరాజు రామకృష్ణంరాజు, శ్రీమతి పేలూరి సత్యవతి సంస్కృతం విశిష్టతను ఉగ్గడించారు.

పాలచర్ల ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవం

రాజమండ్రి, ఏప్రిల్ 12—కోరుకొండ పంచాయతీ సమితిలోని పాలచర్ల అప్పర్ ప్రాథమిక స్కూల్ ప్రథమ వార్షికోత్సవం శ్రీ రావిపాటి కృష్ణమూర్తి అధ్యక్షతన ఇటీవల జరుపబడినది. పాఠశాల ప్రధానోపాధ్యాయుణు శ్రీ పి. రాముడు వార్షిక నివేదిక చదివారు. సహోపాధ్యాయుణు శ్రీ ఎల్. రామచంద్రరావు వందన సమర్పణ చేశారు. జన గణమనతో సభ ముగిసింది.

కుర్నవల్లి ప్రాథమిక పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవం

అమ్మం, ఏప్రిల్ 12 — పరిగి తాలూకా కుర్నవల్లి గ్రామప్రాథమిక పాఠశాల నూతన భవనానికి, రాష్ట్రపంచాయతీ చేంబర్ అధ్యక్షుణు శ్రీ కె. వెంగళరావు ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి జిల్లాపరిషత్ అధ్యక్షుణు శ్రీ కె. కొండలరావు అధ్యక్షత వహించారు. జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుణు శ్రీ లక్కినేని నర్సయ్య, మతిగి సమితి అధ్యక్షుణు శ్రీ వి. ప్రతాపరెడ్డి, రాజ్యసభసభ్యులు శ్రీ కోట పున్నయ్య, కానవమండలి సభ్యుణు శ్రీ హీరాలాల్ మోరియా, శ్రీ పరదాసు శాస్త్రిణు శ్రీ నందన్ కుమార్ సభలో ప్రసంగించారు. శ్రీ ఏ శేషారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

కోరుకొల్లు ఉన్నత పాఠశాల ద్వితీయ వార్షికోత్సవం

కోరుకొల్లు, ఏప్రిల్ 12— కృష్ణాజిల్లా కోరుకొల్లులోని ఉన్నత పాఠశాల ద్వితీయ వార్షికోత్సవం జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షతన ఇటీవల జరిగింది. కానవమండలి సభ్యులు శ్రీ జి. కృష్ణమూర్తి పతాక వందనం స్వీకరించారు. శ్రీ కోటేశ్వరరావు జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ శ్రీ మాగంటి అంకినీడు (ఎం. పి.) చిత్ర పటావిష్కరణ గావించారు. పరిషత్ వైస్-చైర్మన్ ఎం. వి. కృష్ణారావుచే చిత్రకళా ప్రదర్శన ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుణు శ్రీ పి. సీతారామశర్మ వార్షిక నివేదిక సమర్పించారు. వ్యాయామ పోటీలలో నెగ్గిన బాల బాలికలకు శ్రీ కృష్ణారావు బహుమతులు పంచిపెట్టారు. పంచాయతీ అధ్యక్షుణు, పాఠశాలభవన నిర్మాణ సంఘం కార్యదర్శి శ్రీ పి హెచ్. పాండురంగారావు వందనసమర్పణతో వార్షికోత్సవం ముగిసింది.

మంగళగిరి

మంగళగిరి, ఏప్రిల్ 12— స్థానిక శ్రీ చింతక్రింది కనకయ్య హయ్యర్ సెకండరీ స్కూల్ 17 వ వార్షికోత్సవం ఇటీవల గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి అధ్యక్షతన జరిగింది. పాఠశాల పాలకవర్గం అధ్యక్షుణు శ్రీ ఉడతా వీరాస్వామి కలెక్టర్‌కు, అహూతులకు స్వాగతం చెప్పారు. స్కౌట్ విద్యార్థుల వైతాళికవందనం కలెక్టర్ అంతకుముందు స్వీకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుణు శ్రీ కె. వి. ప్రియానందం సభాంతంలో వందన సమర్పణ చేశారు.

ఒంగోలులో హైస్కూల్ వార్షికోత్సవం నిర్వహణ

ఒంగోలు, ఏప్రిల్ 12— గోరంట్ల వెంకన్న ఉన్నత పాఠశాల వార్షికోత్సవం మొన్న డాక్టర్ వి. ఎల్. నారాయణ అధ్యక్షతన జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుణు శ్రీ గుత్తికొండ లక్ష్మీనారాయణ వివేదిక సమర్పించారు. శ్రీ బత్తుల సత్యనారాయణ, శ్రీ వరకుమార్ మాట్లాడారు. డాక్టర్ వై. వి. ప్రకాశ్ కుమార్ బహుమతి ప్రదానం గావించారు.

శ్రీకాకుళం బాలికోన్నత పాఠశాల వార్షికోత్సవం

శ్రీకాకుళం, ఏప్రిల్ 12— శ్రీకాకుళంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల వార్షికోత్సవం ఇటీవల శ్రీమతి షాంపియ అల్బర్ట్ హాప్పేన్ అధ్యక్షతన జరిగింది. శ్రీమతి కె. సవనీతం హనుమంతరావునాయుడు బహుమతులను పంచిపెట్టారు. కుమారి శమంతక, శ్రీమతి తిమ్మరాజు హైమావతి శివరావు ఉపన్యసించారు. ప్రధానోపాధ్యాయిని కుమారి ఏ. సత్యవతి వివేదిక సమర్పించారు. కార్యదర్శి కుమారి ఏ. జి. నాగేశ్వరి వందన సమర్పణ చేశారు.

కమ్యూనిజాన్ని రూపుమాపిన ఖ్యాతి
మన దేశానికే దక్కవచ్చునని
ఏలూరులో శాసనసభ్యులు
శ్రీ జి.సి. కొండయ్య అభిభాషణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఏలూరు, ఏప్రిల్ 12— పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ పేరని రాజకీయ పాఠశాలలో మాట్లాడడానికి ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు అధ్యక్షుణు శ్రీ వి. బసవరాజు కానవట్యుణు శ్రీ జి. సి. కొండయ్య వచ్చిన సందర్భంలో ఏడవతేదీ సాయంత్రం జిల్లా కాంగ్రెస్‌వారు బహిరంగ సభ ఏర్పాటు చేశారు. సభకు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ బుకలాపు లక్ష్మణదాసు అధ్యక్షత వహించారు.

సభలో శ్రీ రాజు మాట్లాడుతూ ఈ కళాశాలలో మానవ సమాజంలో వచ్చిన మార్పులు గత వేయి సంవత్సరాలుగా రాలేనివి. మానవ సమాజం రూపొంది. నూతన వ్యక్తి ఆవిర్భవించాడని అభిభాషించారు. శ్రీ జి. సి. కొండయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలపై మన దేశంలో అన్ని రంగాలలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు విప్పిచెప్పవలసిన బాధ్యత ఎంతైనా కలదన్ని ఉగ్గడించారు.

కేరళలో ఇరువర్గాల కమ్యూనిస్టులకు వచ్చిన వాటికంటే కాంగ్రెస్‌కే ఓట్లు ఎక్కువ వచ్చాయని, సీట్లు వచ్చినంత మాత్రాన వారిని నిర్బంధంమంచి విముక్తిలను చేయాలనడం, దుర్మార్గం వుంటే కేసులు పెట్టాలనడం అర్థరహితమని, దేశంలో పౌర రాజ్యాంగహక్కులను ప్రజలు ఇప్పుడిప్పుడే అర్థం చేసుకుంటున్నారని. సుస్థిర పరిస్థితులతో మనం ప్రజాస్వామ్యం నెలకొల్పుకుంటున్నామని, అందుకు అవరోధంగా అరాజక పరిస్థితులను రేకెత్తించి, కమ్యూనిజాన్ని మన దేశంలో వ్యాపింపచేయడానికి చైనావారు ప్రయత్నిస్తున్నారని శ్రీ జి సి. కొండయ్య వివరించి, కమ్యూనిజాన్ని రూపుమాపిన ఖ్యాతి మన దేశానికే దక్కవచ్చునన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

మొగల్తూరు బ్లాకు రైతులకు ఎరువులు
సబ్సిడీ, గ్రాంటుల మంజూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఏలూరు ఏప్రిల్ 12—ఎరువుల విస్తృత వినియోగం పథకంక్రింద మొగల్తూరు బ్లాకు ప్రాంతంలోని 178 మంది రైతులకు రు 35 వేల విలువగల రసాయనిక ఎరువులను గత మార్చిలో మంజూరు చేశారు. 73 మంది రైతులకు సబ్సిడీ పథకం క్రింద 60 స్ప్రేయర్లను, 13 ఇనుప నాగళ్ళను సప్లయిచేశారు. పశుగ్రాంటు పద్ధతిపై రు 7 వేల విలువగల తెగళ్ళనుండులను సరఫరా చేశారు.

రు. 7,160 ల విలువగల వైలాన్ నూలు నగదరపై 52 మంది బాలర్లకు, రెండు బాలర్ల పారితోషిక సహకార సంఘాలకు సరఫరాచేశారు. రోడ్లువేయడానికి చించినాడ సరివల్లి గ్రామవనాయకులకు ఒక వేయి రూపాయల బొమ్మల అప్పులు ఇచ్చారు. గతమార్చిలో 71 వృద్ధాప్య పెన్షనులను మంజూరు చేశారు.

తెలంగాణా బంజరాల అభివృద్ధికి కృషి
నెక్కొండ సభలో మంత్రుల వివరణ

వరంగల్, ఏప్రిల్ 12—

అభివృద్ధి కార్యక్రమంతో సంబంధం కలిగివుంటూ, ప్రజలు సమగ్రాభివృద్ధిని, మెరుగుచెందిన జీవన ప్రమాణాన్ని సహకారం ద్వారా సాధించగలరని ఇక్కడకు 16 మైళ్ళ దూరంలోగల నెక్కొండ గ్రామంలో "బంజారా" సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ మహారాష్ట్రి ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ మొన్న చెప్పారు.

బంజారాలు సాంఘికంగా, ఆర్థికంగా వెనుకపడి వున్నారని శ్రీ నాయక్ అన్నారు. వారి అభివృద్ధికి ప్రత్యేక పదుపాయాలద్వారా కృషి జరుగుతున్నది. సహజంలోని ఇతర వర్గాలతో సరిసమాన స్థాయికి వారిని తీసుకరావడానికి చాలా కాలం పడుతుంది.

సభకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు. తమకు ఇచ్చిన సౌకర్యాలను ఉపయోగించుకుంటూ తమ పిల్లలకు విద్య నేర్పించవలసిందిగా బంజారులను, ఇతర వెనుకబడిన కులాలవారిని రాష్ట్ర ముఖ్యమంత్రి కోరారు. అనేక పాఠశాలలు, ఉపాధ్యాయ శిక్షణా కేంద్రాలు, హాస్టళ్ళు ప్రారంభించడం అధికంగా స్కాలర్‌షిప్స్ మంజూరు చేయడం ద్వారా ఈ సౌకర్యాలను అధికం చేయగలమని ఆయన చెప్పారు.

బంజారాల, ఇతర షెడ్యూల్ తెగల సంక్షేమ పథకాలకు తృతీయ ప్రణాళికలోకంటే చతుర్థ ప్రణాళికలో కేటాయింపు మూడురెట్లు అధికంగా వుండాలని సంకల్పించారు.

ఆంధ్ర, తెలంగాణా బంజారాలమధ్యగల తేడా ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రికి చెప్పామని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ఆంధ్ర ప్రాంతం వారికి షెడ్యూల్డ్ తెగలలో చేర్చారు. తెలంగాణా వారిని చేర్చలేదు. తత్ఫలితంగా తెలంగాణా బంజారులకు అనేక సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఇవ్వలేకపోయారు. కేంద్రం ఈ విషయం అనుకూలంగా పరిష్కరిస్తుందనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుణు రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ఉభయ ముఖ్య మంత్రులకు స్వాగతం చెప్పారు. తెగల ప్రజలకు 99 బాలుర హాస్టళ్ళు, 34 బాలికల హాస్టళ్ళు ఉన్నాయన్నారు. తెగల ప్రజలకు మహబూబాబాద్‌లోగాని, మరిపెడలోగాని పెద్ద హాస్టళ్ళు నెలకొల్పాలనే సంకల్పం కలదని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుణు శ్రీ వి తిమ్మారెడ్డి కూడా ప్రసంగించారు.

సమావేశకర్త శ్రీ వమ్మనాయక్ ఇద్దరు ముఖ్యమంత్రులకు స్వాగత పత్రం సమర్పించారు.

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిణి శ్రీ టి ఎస్. పదాలక్ష్మి వందనసమర్పణ చేశారు.

అధిక లాభార్జనకు వర్తక రంగ ప్రవేశం
తగదని ఖమ్మంలో మంత్రి శ్రీ బలరామరెడ్డి హితవు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, ఏప్రిల్ 12— రాష్ట్ర ఆహార శాఖమంత్రి శ్రీ పి. బలరామరెడ్డి మొన్న ఖమ్మం వచ్చారు. శ్రీ జె. వెంగళరావు, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ బెల్లంకొండరావు రాజ్యసభ సభ్యుణు శ్రీ కోట పున్నయ్య జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ లక్కినేని నర్సయ్య, శాసన మండలి సభ్యుణు శ్రీ హీరాలాల్ మోరియా, జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కె. అనంతరెడ్డి ప్రభృతులు మంత్రికి స్వాగతం చెప్పారు. మంత్రి ఖమ్మం మార్కెట్ కమిటీ కార్యాలయావరణలో నిర్మించబడిన నూతన పెద్దపట ప్రారంభోత్సవం చేశారు. మార్కెట్ కమిటీ అధ్యక్షుణు శ్రీ బొల్లి వీరయ్య మంత్రికి స్వాగత పత్రం సమర్పించారు.

సమావేశానికి శ్రీ జలగం వెంకటరావు అధ్యక్షత వహించారు. మంత్రి తమ ప్రసంగంలో పెరుగుతున్న ధరలను అవకాశంగా తీసుకొని అధిక లాభాల నిమిత్తం కొత్తగా వర్తకరంగంలోకి ప్రవేశించేవారివల్ల రైతులు ప్రోత్సహించరాదని అన్నారు. పట్టుబట్టగా విజాయతీగా వ్రతివారు వ్యవహరించాలని ఆయన హితవు చెప్పారు.

పిఠాపురంలో శ్రీ దేవరపల్లి సత్యనారాయణకు సన్మానం

పిఠాపురం, ఏప్రిల్ 12—నూర్జహాన్ పరిమళ ద్రవ్యాలకు ఇటీవల హైదరాబాద్‌లో అల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్‌వారు క్వాలిటీకి మొదటి బహుమతి ఇచ్చిన సందర్భంలో, నూర్జహాన్ సెంట్స్ అధినేత శ్రీ దేవరపల్లి సత్యనారాయణరావును స్థానిక శ్రీ సూర్యరాయ అర్బన్‌బాంకు సన్మానించారు. డాక్టర్ టి. సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించగా మా వి పి వల్ వైస్-చైర్మన్ శ్రీ కుక్కుటేశ్వరరావు, శ్రీ ఎ. సోమసుందరం మాట్లాడుతూ శ్రీ సత్యనారాయణరావు తయారుచేసే "నూర్జహాన్ పరిమళ ద్రవ్యాలు" భారతదేశపు సహజమను పొటగట్టగలవన్నారు.

ఉపాధ్యాయులకు కన్యూమర్ స్టోర్సు
కడపలో ఆర్థికమంత్రి శ్రీ ఎం. చెన్నారెడ్డి హామీ

కడప, ఏప్రిల్ 12— ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మొన్న కడపవచ్చిన సందర్భంలో కడప జిల్లా ఉపాధ్యాయ పరిషత్తు తరపున అధ్యక్షుణు శ్రీ ఎస్. వి. నారపురెడ్డి, కార్యదర్శి శ్రీ బి వెంకటసుబ్బయ్య, శ్రీ వై. రామన్న, శ్రీ ఎం ఖాసిరామ్, శ్రీ ఎం. కె. రాధాకృష్ణ, శ్రీ పి. వి. చలపతి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.

వినతిపత్రానికి మంత్రి సమాధానమిస్తూ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు, ఇన్సూరెన్స్ పథకం అమలుపరుస్తామని, ప్రభుత్వోద్యోగుల కన్యూమర్స్ కోఆపరేటివ్ స్టోర్స్‌లో ఉపాధ్యాయులకుకూడా ప్రవేశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులకు గృహవసతి కల్పించే విషయంలో ఒక్క కడప జిల్లాకే సుమారు మూడుకోట్ల రూపాయలు ఖర్చు కాగలదని, రాష్ట్రంలో ఏర్పాటుచేయడానికి కావలసిన దనం కేటాయింపు ఇప్పట్లో సాధ్యపడదని స్పష్టంచేశారు.

వరంగల్ జిల్లా ఉపాధ్యాయ సంఘం నూతన ఎన్నికలు

వరంగల్లు ఏప్రిల్ 12— రాష్ట్రీయ ఉపాధ్యాయ సంఘం వరంగల్ జిల్లా శాఖ కౌన్సిల్ సమావేశం ఇటీవల హన్మకొండలో జరిగింది. జిల్లా శాఖాధ్యక్షుణు శ్రీ ఎ. రామకృష్ణారావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ ఎ వెంకటనారాయణయాదవ వార్షిక నివేదిక సమర్పించారు. మహమ్మద్ అబ్దుల్‌జబ్బార్ ప్రవేశపెట్టిన ఆదాయ వ్యయ పట్టికను ఏకగ్రీవంగా ఆమోదించారు.

శ్రీ కె. కనకయ్య వర్గీకరణలో జరిగిన మార్పుతో ఎన్నికలలో జిల్లా శాఖ కార్యనిర్వాహక వదవులకు సర్వశ్రీ ఎ రామకృష్ణారావు అధ్యక్షులు; బి వీరయ్య, బి ఎమానువేల్ ఉపాధ్యక్షులు; పి రామరెడ్డి కార్యదర్శి; డి వెంకటేశ్వరరావు, సయ్యద్‌షాహ్ పాలు జాయింట్ సంయుక్త కార్యదర్శులు, ఎం. రాధాకృష్ణమూర్తి ఆర్థిక కార్యదర్శి, ఇ. యాదగిరి స్వామి బి.ఎల్.ఎన్. రాజు, రామానాచారి ఆర్థిక సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయారు. రాష్ట్రీ సంఘాధ్యక్షులు శ్రీ జి ముక్తారెడ్డి నూతన కార్యకర్తలను అభినందించారు.

ఖమ్మం

ఖమ్మం, ఏప్రిల్ 12— ఖమ్మం జిల్లా ఉపాధ్యాయ సంఘం ఎన్నికలు ఇటీవల ఇక్కడ జరిగినవి. జిల్లాలోని పది సమితులలో సంఘం శాఖలు ఏర్పడినవి. జిల్లా సంఘం అధ్యక్షులు శ్రీ డి. సత్యనారాయణరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. జిల్లా సంఘం కార్యదర్శి శ్రీ పి భద్రయ్య వార్షిక నివేదిక చదివారు. శ్రీ ఎ. ఎల్. సత్యహరావు రిటర్నింగ్ ఆఫీసర్‌గా వ్యవహరించారు.

ఈ క్రిందివారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు: అధ్యక్షులు: శ్రీ డి సత్యనారాయణరావు, ఉపాధ్యక్షులు: శ్రీ ఇ లక్ష్మణరావు, శ్రీ కె. గోపాల్ కిషన్‌రావు, కార్యదర్శి: శ్రీ పి భద్రయ్య, సహాయ కార్యదర్శులు: శ్రీ కె. అప్పయ్య శ్రీ జి. సత్యనారాయణ, ఆర్థిక కార్యదర్శి: శ్రీ కె సుబ్రహ్మణ్యం, పబ్లిసిటీ కార్యదర్శులు: శ్రీ వి. రామమూర్తి శ్రీ పి సీతారామారావు శ్రీ ఎస్. రాజేశ్వరరావు.

సిద్దిపేట

సిద్దిపేట, ఏప్రిల్ 12. [illegible] యూనియన్ సిద్దిపేట సెక్టార్ [illegible] ఇటీవల జరిగాయి, అధ్యక్షులుగా శ్రీ కె. రాజయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ ఏ.నరసిం[illegible], కార్యదర్శిగా శ్రీ మొహమ్మద్ అహ్మద్దిన్, సహాయ కార్యదర్శిగా శ్రీ మెట్రామహర్మ, కోశాధికారిగా శ్రీ పి. శివనందం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీ రామిరెడ్డి రిటర్నింగ్ ఆఫీసర్‌గా వ్యవహరించారు.

రహస్యంగా గంజాయి చేరవేత: కంధులూరువద్ద సరకు స్వాధీనం

భద్రాచలం, ఏప్రిల్ 12— రహస్యంగా 14 సంచులలో గంజాయి అక్రమ చేరవేస్తున్న అయిదుగురు వ్యక్తులను పరుకుతో పాటు కుందులూరువద్ద పారెస్ట్ రేంజి ఆఫీసర్ శ్రీ ఉపేంద్రరావు ఇటీవల పట్టుకున్నారు. రేంజి ఆఫీసర్ ఏర్పాటు చేయగా చింతూరు పోలీసువారు మరో ఆరుగురు అనుమానితులను పట్టుకున్నారు. వీరిని కక్షడీకి తీసుకొని ఇక్కడ సబ్‌జైలులో పెట్టారు. దర్యాప్తు జరుగుతున్నది.

నాటకరంగాభివృద్ధికి సంఘటిత కృషి
"రిపర్ట్వా" పద్ధతి అనుసరణీయమని
శ్రీ అబ్బూరి సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 12 — "క్రమబద్ధమైన పద్ధతులలో నాటకరంగం వర్ధిల్లడానికి పాశ్చాత్య దేశాలలో అధిక ప్రచారంలో వున్న "రిపర్ట్వా" విధేయమైనటువంటి సుసంఘటితమైన శాశ్వత నాటక సమాజాలు ఎంతో అవసరం. ప్రస్తుతం మనకు అటువంటి సమాజాలు లేవు. నటులు, దర్శకులు, రచయిత, సాంకేతిక కళాకారులు సమన్వయ సహకారంతో పనిచేసే నాటక సమాజాలను శాశ్వత ప్రాతిపదికపై ఏర్పరచుకుని వాటిని ఉత్తమంగా నిర్వహించినప్పుడే మన నాటక కళకు సముజ్జ్వల భవిష్యత్తును సృష్టించిన వారమవుతాం" అని శ్రీ అబ్బూరి రామకృష్ణారావు ఇటీవల

పటమటలంక మంచినీటి పథకం

మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్యచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 12— ఇక్కడకు రెండు మైళ్ళ దూరంలో వున్న పటమటలంక మంచినీటి పథకాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖామంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య నేటి ఉదయం ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు కృష్ణా జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహిస్తూ స్వాతంత్ర్య సముపార్జనానంతరం గ్రామీణ ప్రాంతాలు ఎంతో అభివృద్ధి పొంది పట్టణ ప్రాంతాలతో పరితూగుతున్నవని అన్నారు. పంచాయతీ రాజ్ పథకాలను ఆయన వివరించారు.

కంకిపాడు సమితి ఉపాధ్యక్షులు శ్రీ గుత్తా రాజారావు, కానవత్యక్షులు శ్రీ మైనేని లక్ష్మణస్వామి మాట్లాడుతూ కంకిపాడు సమితి గ్రామాల అభివృద్ధికి, వ్యవసాయోత్పత్తుల పెంపుదలకు కొల్వలపై వంతెనలు లేక పోవడం అంతరాయంగా వున్నదని పేర్కొన్నారు. రాష్ట్ర పభుత్వం ఈ విషయంలో ప్రత్యేక సహాయం చేయాలని కోరారు.

మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ గ్రామస్థులు కలసి నిర్మాణం వ్యయంలో నూటికి 50 వంతులు భరించిన పక్షంలో తాను అక్కడికక్కడ అనుమతిని మంజూరు చేయగలనని అన్నారు. రాష్ట్రంలో 11వేల ప్రాంతాలలో అసమానత వున్నదని, కొన్ని ప్రాంతాలలో తారోడ్లు ఏమెంటు రోడ్లు కావాలంటే, మరికొన్ని ప్రాంతాలలో అసలు కాలిబాటలేలేవని అయన అన్నారు. కంకిపాడు నియోజకవర్గం కమ్యూనిస్టు కానవత్యుల్లో మంత్రి ప్రకటించారు.

తొలుత పెదపులిపాక పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కొమ్మా వెంకటరంగారావు స్వాగతవచనం సమర్పించారు. గ్రామ పౌరసంఘం తరపున మరొక వన్నారావుకు కూడా సమర్పించారు.

కంకిపాడు సమితి అధ్యక్షులు శ్రీ వల్లూరి పూర్ణచంద్రరావు వందన సమర్పణ చేశారు. మంత్రి గౌరవార్థం అల్పాహార విందు జరిగింది.

బందరు బస్సు డిపోలో ప్రయాణీకుల అవస్థలు

త్రాగడానికి నీరు, కనీసపు పారిశుద్ధ్యం లేని వైనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, ఏప్రిల్ 12— బందరు ఆర్. టి. సి. బస్ డిపోలో ప్రయాణీకులకు నీమాత్రం సౌకర్యాలు కల్పించబడని కారణంచే వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలియవచ్చింది. మండు టెండలో ప్రయాణీకులకు ముఖ్యంగా పసిపిల్లలకు త్రాగడానికి గ్రోక్కెడు నీరుకూడా ఆర్. టి. సి. ఆవరణలో లభ్యం కావడంలేదు. వేసవికాలంలో కూడా ఆర్. టి. సి. స్థానిక అధికారులు మంచినీటి సౌకర్యం కలిగించలేదు.

మరుగుదొడ్డి పేరుకుమాత్రం వున్నది దానిని పీనారు శుభ్రపరచరు. దానిమంచి వచ్చే దుర్వాసన భరించరానిది. విజయవాడకు చెందిన శ్రీ ఎస్. కోటేశ్వరరావు అనే ప్రయాణీకుడు మూత్ర విసర్జనకు మరుగు దొడ్డిలోకి వెళ్ళి దుర్వాసన పీల్చి వాంతులతో బయటకు వచ్చి ఆరోగ్యాన్ని కోల్పోయారు. అధికారులు ఈ విషయంలో ఏమీ పట్టి చుకోలేకపోవటమే కాక ప్రజలు ప్రజలు రోగ పీడితులై మృత్యువాత పడవచ్చునని భయభ్రాంతులు పొందుతున్నారు.

ఎంక్వయిరీ ఆఫీసులో గుమస్తాలు లేరు. టెలిఫోన్, గడియారం లేకపోవడంవల్ల దూర ప్రయాణ యాత్రికులు బస్సులు బయలు దేరే వివరాలు చెప్పకపోవడంచేత, ప్రతి బస్సు ఆలస్యంగా బయలుదేరడంవల్ల ప్రయాణీకుల ఇబ్బందులు పెరిగాయి. స్వల్ప సమస్యల పరిష్కారానికి స్థానిక అధికారులు ఏ మాత్రం శ్రద్ధ వహించలేదని అనుకొంటున్నారు. రూపాయి. ఇరవై అయిదు పైసలు టిక్కెట్లు లేవు. మినహ అయిల్‌కూడా లేని స్థితిలో ఇక్కడి డిపో పనిచేస్తున్నదట.

బస్సుల పూర్తికండిషన్‌లో లేని కారణంగా మార్గమధ్యంలో చాల బస్సులు చెడి ఆగిపోతున్నాయి. బస్సు ప్రమాదాలు తరచు సంభవిస్తున్నాయి. అటు సిబ్బందిలోను, ఇటు ప్రయాణీకులలోను విరుత్సాహం నెలకుంది. స్థానిక అధికారుల ప్రత్యేక శ్రద్ధ వహించక పోతే ఇబ్బందులు ఇతోధికం కాగలవని భావించబడుతున్నది.

జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ మండా వెంకటకృష్ణారావు బందరు డిపోలో ప్రయాణీకులు పడుతున్న వివిధ ఇబ్బందులను పొంచి వడుస్తూ పత్రికలకు ఆర్. టి. సి. పోర్టు చైర్మన్ శ్రీ వి. బి. రాజుకు మొన్న ఒక వినతి పత్రం సమర్పించారు.

డాక్టర్ రాధాకృష్ణన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12— ప్రస్తుతం లండన్‌లో వున్న రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ 19 వ తేదీ ఉదయం ఆరుగంటలకు తిరిగి న్యూఢిల్లీ రాగలరని పన్న దిక్కడకు త్తమానం చేరింది.

Printed and Published by K.L.N Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Sanker Dass's Venkateswara Press

డేవిస్ కప్ టెన్నిస్:

4-0 మ్యాచ్‌ల తేడాతో దక్షిణ వియత్నాంపై ఇండియా విజయం

— విజయవాడలో పోటీలు సమాప్తి

విజయవాడ, ఏప్రిల్ 12— డేవిస్ కప్ తూర్పు మండలం గ్రూప్ 'బి' ఫైనల్స్ పోటీలో 4-0 తేడాతో ఇండియా దక్షిణ వియత్నాంను ఓడించింది.

ఇవాళ జరిగిన నాల్గవ మ్యాచ్‌లో వర్స్ సింగిల్స్ ఇండియా రిజర్వు ఆటగాడు ఆర్. వెంకటేశన్ లోహోవాంగ్‌డక్ 8-1 సెట్లలో ఓడించాడు. మొదటి రెండు సెట్లలోను వెంకటేశన్ అధిక్యతనుప్రదర్శించాడు. మూడవ సెట్‌లో విత్నాయం ఆటగాడు కొంతకూడా ప్రతిభావంతంగా ఆడాడు. వివరిస్తరతు ఈ సెట్ ఎవరు గెలుస్తారో చెప్పలేక పోయారు. ఈసెట్‌లో లోహోవాంగ్‌డక్ ఆర్. వెంకటేశన్‌ను 8-6 తేడాతో ఓడించాడు.

నాల్గవ సెట్‌ను వెంకటేశన్ గెలవడంతో డేవర్స్ సింగిల్స్ మ్యాచ్‌ని ఇండియా గెలుచుకున్నది.

అయిదవ మ్యాచ్‌లో భారతీయ ఆటగాడు ఎ. మిశ్రా దక్షిణ వియత్నాం ఆటగాడు వాన్-థాన్‌ల మధ్య ప్రారంభమైనది అయితే చీకటి పడడంవల్ల పూర్తికాకుండానే ఈ మ్యాచ్‌ని రద్దు చేశారు.

పూర్తి అయిన రెండు సెట్స్‌ను మిశ్రాయే గెలుచుకొన్నారు. వాన్-థాన్‌ను మిశ్రా 6-2, 6-4 తేడాతో ఓడించారు.

ఇవాళ దక్షిణ వియత్నాంలో ఆడిన భారతీయ ఆటగాళ్ళు వెంకటేశన్, మిశ్రాలు ఇరువురూ ద్వితీయ, తృతీయ శ్రేణికి చెందినవారు.

ఆర్. వెంకటేశన్, రికల మ్యాచ్‌కి రెండుగంటలకు పైగా పట్టింది.

వియత్నాం ఆటగాళ్ళు మద్రాసు పయనం

వియత్నాం ఆటగాళ్ళు వాన్-బే, లొహా వాంగ్‌డక్, వాన్-థాన్, కెప్టెన్ మైదాన్ ఎళ్ళవాన్‌లు నేటి రాత్రి మెయిల్‌లో మద్రాసు వెడుతున్నారు వారు అక్కడి మంచి రేపు సాయంత్రం విమానంలో కలకత్తా వెళ్ళి బుధవారం వారు పైనల్ చేరుకొంటారు.

శ్రీ కేశవ దాసుకు సన్మానం

జంటనగరాల తరపున "దాసరత్న" బిరుదు ప్రదానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 12 — బెంగుళూరు దాసాశ్రమానికి చెందిన కీర్తన కేసరి శ్రీ భద్రగిరి కేశవదాసు జంటనగర వాసులు మొన్నరాత్రి సన్మానించారు.

సనాతన ధర్మానికి వారు చేసిన సేవకు "దాసరత్న" అను బిరుదును ఇచ్చారు.

రవీంద్ర భారతిలో ఉత్సవ సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టం థానుపిళ్ళై 30 సంవత్సరాల తరపున శ్రీ కేశవ దాసుకు సన్మాన పత్రం సమర్పిస్తూ బిరుదును ఇచ్చారు.

జంటనగరవాసుల తరపున శ్రీ పట్టం థానుపిళ్ళై శ్రీ కేశవదాసుకు నగదు బహుమతిగా ఇచ్చారు.

తెనాలిలో రైల్వే ఇన్‌స్టిట్యూట్ వార్షిక సమావేశం

తెనాలి, ఏప్రిల్ 12— స్థానిక రైల్వే ఇన్‌స్టిట్యూట్ వార్షిక వర్తమాన సమావేశం ఆదివారం శ్రీ టి. ఎస్. శివా అధ్యక్షతన జరిగింది. అదే బయట రంగస్థలానికి శ్రీ ఎస్. జయజయరావు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ సుబ్బారావు బృందంవారు కథకళి తూటి పూటి నృత్యాలను ప్రదర్శించారు. శ్రీ రాజు నేతృత్వం క్రింద "వైకుంఠ" నాటకాన్ని ప్రదర్శించారు.

సింహాచలంలో యాత్రికులకు విశ్రాంతి గృహం

విశాఖపట్నం, ఏప్రిల్ 12 — సింహాచలంలో శ్రీ నరసింహస్వామి దేవాలయం ఉన్న కొండపద్ద యాత్రికులకు ఒక విశ్రాంతి గృహాన్ని ప్రభుత్వం నిర్మించింది. దీనికి "చందన" అని పేరుపెట్టారు. దీనిలో ఆధునిక సౌకర్యాలన్నీ ఉన్నాయి. దూరప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చే యాత్రికులు దీనిని ఉపయోగించుకోవచ్చునని, విశాఖపట్నం రీజినల్ టూరిస్టు ఇన్స్పెక్టర్ ఇస్కాన్ మార్కెట్ వద్ద, మెయిన్ రోడ్ విశాఖపట్నంనుంచి పొందవచ్చునని రీజినల్ టూరిస్టు ఇన్స్పెక్టర్ ఆఫీసర్ ప్రకటిస్తున్నారు.

మద్రాసు రేవులో ఆహారధాన్యాల రవాణా కృషిలో సమస్త లైసెన్సులు తరగతుల కార్మికులకు ప్రోత్సాహమిచ్చే నిమిత్తం బహుమతుల పథకాన్ని ప్రవేశపెట్టడానికి పోర్టు ట్రస్టు అధికారులు నిశ్చయించారు.

పెరవలి సమితిచే 342 వృద్ధాప్యపు పెన్షనుల మంజూరు

ఎరువుల, వ్యవసాయ పరికరాల సరఫరా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిడుమోలు, ఏప్రిల్ 12— గత ఫిబ్రవరి మార్చి నెలలో 342 వృద్ధాప్యపు పెన్షనులను పెరవలి పంచాయతీ సమితి మంజూరుచేసింది ఎరువుల విస్తృత వినియోగ పథకంక్రింద రైతులకు గత మార్చిలో దు. 49వేల విలువగల రసాయనికి ఎరువులను మంజూరు చేసింది. కంట్రిబ్యూషను పద్ధతిపై 60 స్ప్రేయర్లను, నబ్బిడీ పద్ధతిపై తొమ్మిది ఇనుప నాగళ్ళను, రెండు డస్టర్లను సరఫరా చేసింది. పెరవలిలో ఒకటి, తణుకులో ఒకటి పౌష్టికాహార కేంద్రాలను ప్రారంభించారు. ప్రాథమిక పాఠశాలలో ఆటపరికరాల నిమిత్తం గ్రామస్థులు ఏభైవందల రూపాయల నిచ్చారు. బాలర్లకు నబ్బిడీ పథకంక్రింద 265 కిలో గ్రాముల పత్తినూలును సరఫరా చేయడం జరిగింది.

బందరులో "తేనెమనసులు" తారలకు సన్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, ఏప్రిల్ 12— బాబూమూవీస్ వారి "తేనెమనసులు" చిత్రం శతాధిక నటీ, నట, దర్శక, నిర్మాతలకు స్థానిక మెహలీ మంజిల్ భవనంలో మినర్వాటాకీస్ యజమానులు మొన్నసన్మానించారు. కృష్ణకిశోర్‌లో ప్రదర్శించబడుతున్న "తేనెమనసులు" అటలలో ప్రేక్షకులకు ముఖ్య నటీనటులను దర్శకులు శ్రీ అడుర్తి పరిచయం గావించడానికి ఇక్కడకు వచ్చారు.

దర్శకులు శ్రీ అడుర్తి, నిర్మాతలు శ్రీ సి. సుందరం, శ్రీ పి. చంద్రశేఖరరావు, సుకన్య, సంధ్యారాణి, వాణీబాల, రామ్మోహన్, కృష్ణ, కోనేశ్వరశాస్త్రిగార్లను ఉచితరీతిన సన్మానించారు.

స్థానిక ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ బూరగడ్డ వాయునందనరావు, శ్రీ దారా శేషావతారం నటీనటులను, దర్శక నిర్మాతలను పూలమాలాలంకృతుల గావించారు.

శ్రీ ముదుమూరి శేషగిరిరావు నటీనటులను, దర్శక, నిర్మాతలను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

దర్శకులు శ్రీ అడుర్తి సుబ్బారావు తమకు, తమ నటీనటులకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు. వారి గౌరవార్థం ఏర్పాటుచేసిన తేనీటి విందుకు స్థానిక సమాజాలు, కళాకారులు పెక్కుమంది హాజరయారు.

శ్రీయుతులు నాదెళ్ళ పురుషోత్తమశాస్త్రి, సి. వి. నారాయణరాజు, లితో కృష్ణమూర్తి ఈ కార్యక్రమాలను నిర్వహించారు.

విజయవాడ గాంధిపర్వతంపై ప్రార్థన, ఫిలిం ప్రదర్శనలు

విజయవాడ, ఏప్రిల్ 12— స్థానిక గాంధి పర్వతంపై 13 వ తేదీ సాయంత్రం ప్రార్థనలు జరుగుతాయని, రాత్రికి గాంధీ స్మారకనిధివారి తలన చిత్రాలు ప్రదర్శింపబడతాయని శ్రీ మల్లెల శ్రీరామమూర్తి తెలియజేశారు.

ధరవరలు

విజయవాడ, ఏప్రిల్ 12—

బులియన్ మార్కెట్

నిండి 1 కిలో గ్రాం	277.00
,, 10 గ్రాం	2.35

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్తవి	230.00
పాతవి	300.00
రాజమండ్రిలో కొత్తవి	210.00
పాతవి	280.00
అమలాపురంలో కొత్తవి	210.00
పాతవి	270.00
పాలకొల్లులో కొత్తవి	220.00
పాతవి	280.00

అపరాలు

పెసలు 100 కిలో గ్రాం	68.00
మినుములు	58.00
పెసలు	81.00
శనగలు కొత్తవి	115.00
వేరుశనగకాయ కొత్తవి	73.91
వేరుశనగపప్పు	112.50
వేరుశనగ నూనె	232.50

నియ్యం ధరలు

పంబర్లు (కిచిడి) 100 కిలో గ్రాం	4.0
అక్కుళ్లు	63.0

ధాన్యం ధరలు

అక్కుళ్లు 75 కిలో గ్రాం	29.25
పంబర్లు (కిచిడి)	33.75



కోవ్-ఫాబ్రిక్సు
ప్రత్యేక రిబేటు
రు. 1-కి 10 పైసలు
ఆంధ్రప్రదేశ్ అంతటా అన్ని చేనేత సహకార సంఘములలోను ఈ సప్తాహ సందర్భముగా యివ్వబడును.

11 వ చేనేత సప్తాహం
సందర్భంలో
ఆంధ్ర చేనేత పారిశ్రామికులకు
మా శుభాకాంక్షలు

కోవ్-ఫాబ్రిక్సు
ప్రత్యేక రిబేటు
రు. 1-కి 10 పైసలు
ఆంధ్రప్రదేశ్ అంతటా అన్ని చేనేత సహకార సంఘములలోను ఈ సప్తాహ సందర్భముగా యివ్వబడును.

చీరాల సహకార నూలుమిల్లు
సహకార సిద్ధాంతానికి ప్రధాన సూత్రమయిన స్వసహాయాన్నే ఆధారం చేసికొని ఆంధ్ర చేనేత పారిశ్రామికులు స్థాపించుకున్న రెండవ సహకార నూలు మిల్లు
12,000 కదుళ్ళతో NF 34, 37, 52 లలో నెలకు 200 బేళ్ళ నాణ్యమైన నూలు ఉత్పత్తి జరుగుచున్నది.

గాంధీ చేనేత సహకార సంఘం
పెడన, కృష్ణా జిల్లా.
* చక్కని డిజైనులు
* పక్కారంగులు
* దట్టమైన నేతలు
* సరసమైన ధరలకు
ప్రసిద్ధిగాంచినవి పెడన చీరెలు.

ఘంటశాల జ్ఞానోదయ చేనేత సహకార సంఘము
ఘంటశాల, కృష్ణా జిల్లా.
* నాణ్యమైన నేతకు
* పక్కారంగులకు
* సరసమైన ధరలకు
ప్రసిద్ధిగాంచినవి
ఈ సంఘంచే తయారుచేయబడిన చీరెలు.

బందరు రవీంద్రా చేనేత సహకార సంఘము
బందరు, కృష్ణా జిల్లా.
సామాన్య ప్రజానీకానికి అందుబాటులో ఉండే
* అందమైన,
* నాణ్యమైన,
* రంగురంగుల చీరెలు
తయారు చేయుటలో ఈ సంఘం పేరు, ప్రఖ్యాతులు పొందినది.

ఏలూరు చేనేత సహకార సంఘం
పశ్చిమగోదావరి జిల్లా
ఈ సంఘంలో తయారయ్యే గాడా తానులే గాక, చీరెలు, దోవతులు, దుప్పట్లు, తుండు గుడ్డలు కూడా దట్టమైన నేతగలిగి దేశీయ మానాన్ని పొందినవి.
ఆంధ్రదేశంలోని చేనేత సహకార సంఘాలలో ఏలూరు సంఘం పెద్దది.

ఆంధ్ర కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్
గుంటకల్లు.
ప్రభుత్వ సహాయముగాని ప్రజా సహాయముగాని లేకుండా "ఆంధ్ర"లోని చేనేత సహకార సంఘముల స్వంత పెట్టుబడితో నిర్మించబడిన భారతదేశములోని ప్రథమ సహకార భారీపరిశ్రమ
24,000 కదుళ్ళతో, NF 17, 22,34 లలో నెలకు 1000 బేళ్ల నూలు చేనేత సంఘాలకు సరఫరా చేయుచున్నది.

కప్పలదొడ్డి చేనేత సహకార సంఘం
కప్పలదొడ్డి, కృష్ణా జిల్లా.
* చక్కని డిజైనులు
* పక్కారంగులు
* దట్టమైన నేతలు
కప్పలదొడ్డి చీరెలు ప్రత్యేకత

సర్వోదయ చేనేత సహకార సంఘం
పెడన, కృష్ణా జిల్లా.
ఈ సంఘంలో తయారయ్యే పేటు, గడి చీరెలు ప్రజాదరణను చూరగొంటున్నవి.
పెడన పెద్ద చేనేత కేంద్రం

పోలవరం చేనేత సహకార సంఘం
పోలవరం, కృష్ణా జిల్లా.
ఆధునిక రీతులు
పెద్ద పేటుచు చీరెల ఉత్పత్తికి
పోలవరం
పేరు పొందింది.

బందరు చేనేత సహకార సంఘం
కృష్ణా జిల్లా
★
బందరు
* కలంకారీ అద్దకానికేకాక
* అందమైన రంగులుగల
* చేనేత చీరెలకు కూడా
ప్రసిద్ధి.

చల్లపల్లి చేనేత సహకార సంఘము
దివి తాలూకా, కృష్ణా జిల్లా.
★
* సరికొత్త డిజైనులలో
* చీరెలు తయారు చేయుటలో
* ఈ సంఘం కీర్తి పొందింది.

ఐలవరం చేనేత సహకార సంఘం
ఐలవరం, గుంటూరు జిల్లా.
★
* ఆంధ్ర దేశమంతటా
* ఐలవరం చాపలు
* ప్రజామోదం పొందినవి.

ఆంధ్ర చేనేత సహకార సంఘము లిమిటెడ్, గాంధీనగరం - విజయవాడ-3.